31647

Reg. No. 1118.

Founder : K NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, MONDAY, 11-1-43 * No. 251

బ్రిటిషుపరిపాలకులు కేవలం స్వార్థపరులుకారు

ఫిన్లాండు అధ్యక్షత

—(*)—

మార్షలు మానర్‌హీమును ఎన్నుకొన ప్రయత్నం

డాక్టరు రైటీ పట్ల ప్రజల విముఖత

స్టాకుహోం, జనవరి 10:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాస్తున్నాడు:—

ఫిన్లాండు అధ్యక్షుపదవికి డా॥ రైటీ గారిని మళ్లీ ఎన్నుకోకుండా వారికి బదులు మార్షలు మానర్‌హీంగారిని ఎన్నుకోవా లని ఒక ఉద్యమం బయల్దేరియున్నదని స్టాక్‌హోంనుండి వార్తలవల్ల తెలియుచున్నది. అధ్యక్షుని ఎన్నిక ఫిబ్రవరి 15 వ తేదీ జరుగును.

డా॥ రైటీగారి విషయమై ఆలోచించుటకు కలిగిన సోషలు డెమోక్రాట్ పక్షం వారును పలుకుబడిగల ఫినో స్వీడిష్ పక్షాల వారును, డాక్టరు మానరుహీంగారి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నారు. డా॥ రైటీగారు ఇనుక అంతగా నాజీల అభిమానిగా యుండకపోయినప్పటికి వారు చాలా మారిపోయి ఫిన్లాండుయొక్క యుద్ధవిధానమునకు వారే బాధ్యులైనట్లు ప్రజలలో అభిప్రాయమున్నది.

మార్షలు మానర్‌హీముగా రింత వరకు అధ్యక్షుపదవిని నిరాకరించిన మాట్రుపుడు బహుశా వారంగీకరింతురని తొందరు ఫిన్నులు తలుస్తున్నారు. ఫిన్లాండు చరిత్రలో యిప్పటి సమయము కడు క్లిష్టమైనట్టిదిగా నున్నందున మానర్‌హీముగారు అధ్యక్షుతకు వచ్చినచో అధికసంఖ్యాకులకు తృప్తి కలుగవచ్చును. అధ్యక్షుపదవికి ఎన్నుకోబడుట తనకు సమ్మతమని మానర్‌హీముగారు బహిరంగముగా ప్రకటించినేగాని డా॥ రైటీగారిని ఆ పదవినుండి తొలగించుట కష్టం కావచ్చునని స్థితిగతులు తెలిసినవారి అభిప్రాయమై యున్నది.

డాకరులో క్రొత్త సేన

మిత్రమండలికి తోడ్పడ తయారగుచున్నది

వాషింగటను, జనవరి 10:—

డాకరురేడియో నేడీదినవరీతి ప్రకటించినట్లు యుద్ధకార్యాలయంవారికి తెలియజేయబడెను:

జనరలు జిరోగారు ఆఫ్రికాలో 1943 ఫ్రెంచి సేనను యూరోపు విముక్తికార్యమునందు పాల్గొన తయారు చేస్తున్నారు.

అందులో సకవచమోటారు దళములు, విమానదళములు ఉండును. అవన్ని అమెరికాయందే తయారగును. ఉత్తరాఫ్రికా దేశీయులు సిసగాలీసు సైనికులుగ చేరుతున్నారు. ఆయుధపరికరాలను, తగినంత మంది సైనికులను సంపాదించ తనుప్రయత్నములన్ని చేయబడినవి.

డానెట్టు వంకకు రష్యను పురోగమనము

కాకసనులో జర్మను సేనలకు దిగ్బంధనము

రష్యను సేనకు సాల్స్క్ 30 మైళ్లదూరంలో నున్నది

స్మాలెన్స్కు రంగంలో గొప్పయుద్ధము

మాస్కో, జనవరి 10:—

వరోనెజురంగ దక్షిణభాగంలో రష్యనులు జర్మనుల గొప్ప తిరుగుదాడిని భగ్నమొనరించి, ఇప్పుడు డానెట్టుకు 19 మైళ్ల దూరములో నున్నారు.

కాకసులో జర్మనుసేనల కన్నివైపుల అపాయము పేర్పడుచున్న విధమును రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వర్ణించుచున్నారు:—

"స్టాలిన్గ్రాడు రంగములో స్టాలిన్గ్రాడుకు దక్షిణమున నున్న కలాచుక్ ప్రదేశమునుండి కాకససు తూర్పుభాగములోనికి త్రోసికొనివచ్చిన రష్యను సేనకును కాకససు తూర్పుభాగములోని మజ్డాకునుండి ఉత్తరముగాపోవు రష్యను సేనకును మధ్య నున్న దూరమిప్పుడు 30 మైళ్ల దూరమే. ఈ రెండుసేనలు కలసికొని మయాకారముగా ఇచ్చటి జర్మనుసేనలను చుట్టివేయగలవు.

కాకసను పడమటిభాగము

స్టాలిన్గ్రాడు రంగంలో స్టాలిన్గ్రాడుకు నైరృతిగానున్న కాలిమ్కోవో ప్రదేశమునుండి స్టాలిన్గ్రాడు-క్రాస్నోడారు రైలు మార్గముమీదుగా నైరృతిగా కాకససు పడమటిభాగములోని టిఖారెట్స్కా వంకకు త్రోసికొనివచ్చుచున్న రష్యను సేన సాల్స్కుకు 30 మైళ్ల దూరములో నున్నది. అనగా టిఖారెట్స్కుకు ఇంకను సుమారు 120 మైళ్ల దూరము.

నైరృతిగా టిఖారెట్స్కా వంకకు వచ్చు ఈ రష్యను సేన మూలంగాను, సాల్స్కు నుండి రాస్టావుకు పడమరగా పోవు బ్రాంచి రైలుమార్గముమీదుగా రాస్టావువంకకు పోగల రష్యను సేనవల్లను కాకససు పడమటి భాగములో క్యూబాన్ ప్రదేశములో గుమికూడి యున్న 3 లక్షల జర్మనుసేన చుట్టు ముట్టబడును.

టిఖారెట్స్కు ప్రాముఖ్యము

మజ్డాకు-రాస్టావు రైలుమార్గమును, స్టాలిన్గ్రాడు-క్రాస్నోడారు రైలుమార్గమును కలియుచోట టిఖారెట్స్కా పట్టణమున్నది.

దీనినిరష్యనులు స్వాధీనపరచుకొన్నచో, కాకససు పడమటి భాగములోని జర్మను సేనలు గాని, కాకససు తూర్పుభాగములోని జర్మను సేనలు గాని ఉత్తరముగా తప్పించుకొనిపోజాలవు. తక్కిన వైపుల సముద్రము. సముద్రమీద గొప్పసేనను నేరవేయు శక్తి జర్మనులకు లేదు."

వజ్డాకు కుత్తరమున

మజ్డాకునుండి ఉత్తరముగా పోయిన రష్యను సేన జర్జెవెస్కు ప్రదేశములో పోరుచున్నది. కొంత రష్యను సేన పిరూటిగార్స్కుకు 16 మైళ్లలో నున్న టోల్స్కాలో విడిసెను. కొంతరష్యను సేన జార్జెవెస్కు పట్టణమునకు 5 మైళ్లలోనున్న ఎటోకాను పట్టుకొనెను. మరి కొంత రష్యను సేన సాల్టోట్స్కా అలెగ్జాండ్రోవస్కాను ఆక్రమించి ఒకమైలు దూరములో నున్న జార్జెవెస్కు - ఉస్ట్లేనోవస్కు బ్రాంచి రైలుమార్గముమీదుగా పురోగమనము సాగింపజూచుచున్నది.

సాల్స్కుకు భయము

సాల్స్కులో నున్న జర్మను సేనకు ఉపద్రవ మతిశయించినది. 50 మైళ్ల ఉత్తరమున గల మార్టినోవ్కా నుండియు, 32 మైళ్ల వాయవ్యమున వెసెల్యీ నుండియు రెండుసేనలు సాల్స్కు వంకకు వచ్చుచున్నవి.

స్టాలిన్గ్రాడు - క్రాస్నోడారు రైలు మార్గముమీదుగా వచ్చు రష్యనుసేనలో కొంతభాగం కొంచెముపడమరగా సాల్స్కు నదితీరముననున్న రష్యను సేనతో ఈ ప్రదేశమున కలసికొనగలదు.

రదియను వైమానికుల వ్రతావం

స్టాలిన్గ్రాడు - క్రాస్నోడారు రైలు మార్గమును, సాల్స్కు-రాస్టావు రైలుమార్గమును శత్రువు ఉపయోగించుటకు వీలు లేకుండ అచ్చటచ్చట రష్యను విమానములు కడచిన పక్షము దినములలో తీవ్రముగా బాంబుల వర్షము కురిపించి సర్వనాశనమొనరించెను.

పట్టుపడిన యుద్ధసామగ్రి

ఒక రష్యనుసేన 20 టాంకులను, చేతితో విసరుబాంబులను 25 వేలను, 170 లారీలను, 9 వేల మందుగనులను రణరంగములో సంపాదించెను.

కాకససులో 25 జర్మను డివిజనులు పట్టుదలతో యుద్ధము చేయుచున్నవి. టాట్సిన్స్కాయా సాల్స్కులమధ్య 25 జర్మను డివిజనులు ఉక్కిరిబిక్కిరి యగుచున్నవి.

రష్యను ప్రకటన

కాకససులో జార్జెవస్కుకు 15 మైళ్ల ఈశాన్యమున వరష్టాపు అలెగ్జాండ్రావు పట్టణమునుండియు యుకూమా, యార్మకోవో, కముల్యూకోవ్, మల్కా, పెట్రోవిస్కీలనుండియు శత్రువును తరిమివేసినట్లు రష్యను ప్రకటనలో కలదు.

రాస్టావుకు ఉపద్రవం

కాకసను పడమటిభాగమునకు ద్వారబంధమువలెనున్న రాస్టావును అన్నివైపులను గా రష్యనుసేనలు క్రమ్మివేయుచున్నవి. మిల్లెరోవో - రాస్టావు రైలుమార్గ

(4 వ పేజి చూడుడు)

న్యూగినీయుద్ధములో జపాను నష్టాలు

వాషింగటను, జనవరి 11:—

అమెరికా యుద్ధశాఖ అధికారి ఇట్లు ప్రకటించెను.

"న్యూగినీలో జపాను వారివి అధమపక్షము 353 విమానములు 19 యుద్ధనౌకలు 87 వాణిజ్య నౌకలు నాశనమైనవి.

మరి 88 యితర విమానములు కూడ నాశనముచేయబడియుండును. ఈప్రాంతములో యుద్ధము ప్రారంభమైనదిమొదలు యిప్పటివరకు జపానువారి నౌకాదళములో జలాంతర్గాములుకాకుండ మిగిలినవాటిలో 6 క్రూయిజరులను, 18 డిస్ట్రాయరులను, 85 వాణిజ్య నౌకలను మన విమానదళము నాశనముచేసినది.

"మేము పోరునొసగగల స్థితిలో నున్నాము"

జపాను విజయాలగూర్చి జనరలు టోజో ప్రకటన

టోకియో, జనవరి 9:—

మిత్రదేశాలమీద నాంకింగు ప్రభుత్వం గావించిన యుద్ధప్రకటన విషయమై జపాను ప్రధాని జనరలు టోజోగారి వాళ్ళ ఒక ప్రకటనలో యిట్లు చెప్పిరి. "తూర్పు ఆసియాలో యుద్ధంయొక్క మొదటి సంవత్సరములో జపాను పొందిన అనేక విజయాలవల్ల ఆయుపట్టువంటిదేశాలు జపానుకు లభించినవి. వాటిమూలాన జపాను యిప్పుడు బలమైనస్థితిలో నున్నది. మేము పోరు నొసగగల్గితిలో నున్నాము."

నాంకింగులో దేశరక్షణ కౌన్సిలు

బర్లిను, జనవరి 10:—

జపాను ప్రోద్బలంవల్ల బ్రిటను మిత్రదేశాలపై నిన్న యుద్ధం ప్రకటించిన వైనాలోని జపాను అధీనమగు నాంకింగు ప్రభుత్వముయొక్క అధిపతి వాంగ్-చింగ్-వీగారు దేశరక్షణ కౌన్సిలు నొక దానిని స్థాపించిరని జర్మను రేడియో దెలిపెను. నాంకింగు యుద్ధశాఖా మంత్రులు, నౌకాశాఖ మంత్రులు కూడా ఆ సంఘమున సభ్యులుగా నుందురు.

యుద్ధానంతరం ఇండియాకు సంపూర్ణ స్వపరిపాలనం

కాలనీల పరిపాలనను గురించి మారిసన్‌మంత్రి వివరణ

బ్రిటిషు సామ్రాజ్యాదర్శ ప్రశంస

లండను, జనవరి 11:—

నేటిదినం న్యూకాజిలు నగరంలో కాలనీల మంత్రి హెర్బర్టు మారిసను గారు మాట్లాడుచు బ్రిటిషు పరిపాలకులు కేవలం స్వార్థపరులు కారనిరి.

ఈ కాలనీల సమస్య తప్పనిసరిగ ప్రపంచ పౌరసత్వమునకు దారితీయు నని చెప్పిరి.

భారతదేశంగూర్చి చెప్పుచు యుద్ధానంతరం భారతీయులు పుచ్చుకొన ఉద్దేశమున్నంత మాత్రాన వారికి స్వపరిపాలనం లభింపగల దనిరి.

యుద్ధానంతరము భారతదేశమునకు స్వపరిపాలన

మారిసన్ గారిట్లు చెప్పిరి:—

భారతదేశము విషయము, ఇతర కాలనీల విషయము ఆలోచింపుడు. ఈదేశముల రాజకీయాభివృద్ధిలో తరతమభేదము లసేకము కలవు. పూర్వ అనాగరిక పౌనిసత్వస్థితిలోనున్న దేశములు కొన్ని కలవు. సింహళములో చాలవరకు స్వపరిపాలనము కలదు. పుచ్చుకొన ఉద్దేశమున్నంత మాత్రాన యుద్ధానంతరము భారతదేశమునకు సంపూర్ణ స్వపరిపాలనము లభింపగలదు.

వాణిజ్యము పెంపొందించుకొను నుద్దేశ్యము

వాణిజ్యమును పెంపొందించుకొను నుద్దేశ్యముతో ఈ కాలనీలను సంపాదించిరని మన మెరుంగుదుము. వాణిజ్యము పెంపొందించుకొను నుద్దేశ్యము యింకను కలదు. ఈఉద్దేశ్యమువలన కాలనీల ప్రజలకు ఎల్లప్పుడు మేలుకలుగుటలేదు.

ప్రభుత్వమువారి ఉద్దేశ్యము వేరు

కాని ప్రభుత్వమువారి ఉద్దేశ్యము మాత్రము మొదటినుండియు వేరుగానుండెను. ధర్మనిర్వహణాసక్తితో ప్రభుత్వమువారు వ్యవహరించిరి. మన పోషణ మనున్న ప్రజలమేలుకై పనిచేయవలెనని ప్రభుత్వమువారు తలచిరి. ఆత్మగౌరవము నిలువబెట్టుకొనవలె నని వారు ప్రయత్నించిరి. కాలనీలలో మన మనుసరించుచుండిన పద్ధతులలో అనేక దోషములు, లోపములుండెను. నేటి స్థితిగతులు గూడ లోపరహితముగా లేవు. కాని వాణిజ్యకుంటె భిన్నమగు ఉదారాశయములతో ప్రవర్తింపబట్టియే బ్రిటిష్‌వారితో సంపర్కము కలిగినది మొదలు కాలనీలలో క్రమప్రభుత్వము, ఆరోగ్యము, విద్య, సంఘసేవానిరతి, పౌరస్వత్వనీజములు వృద్ధియయ్యెనని అంగీకరింపవలసియున్నది. పౌనవమను న్యాయపరిపాలనా విధానమునకును రాజ్యపరిపాలనా విధానమునకును మనము పునాదులు వేసితిమి. మనక్రిందనుండి అంతగా నభివృద్ధినొందనట్టి ప్రజలవిషయమై మొత్తముమీద కొన్ని సందర్భములలో తప్పిన్నముగా జరిగినను-మొత్తముమీద-మనము న్యాయబుద్ధితోను, దాక్షిణ్యబుద్ధితోను ప్రవర్తించితిమని చెప్పగలను. ఈ విషయములలో మనము త్రొక్కిన మార్గమును అభివృద్ధినొందిన దేశములు గూడ సంతోషపూర్వకముగా ననుసరించెను. బ్రిటిష్‌వారవలంబించిన పద్ధతిని నానా జాతిసమితిగూడ మొదటిరోజులలో ఆదర్శముగాగైకొనెను.

బ్రిటనుపట్ల కాలనీల విశ్వాసము

బ్రిటిషువారి సంబంధమును త్రెంచుకొని, స్వతంత్ర దేశములు కాగోరినచో డమ్కర్కు అనంతరము, అన్ని దేశములకును నుంచి అవకాశ ముండెను. కాని మన కాలనీలలో విశేషభాగము మన యెడల నత్యంత విశ్వాసముతో బ్రవర్తించెను. మన యెడల అత్యంతాభిమానము కలదని ఋజువు చేయుటకు వారనేక నిదర్శనములు చూపిరి. మనము స్వార్థపరత్వముతో, అత్యాశతో యితరుల ద్రవ్యాపహరణము గావించు వారముకాము. తమవలె మనము ఇతరదేశముల సంపత్తును స్వార్థమునకై వినియోగించుకొన జాలని లోపము మనలో నుండుటచేత నాజీలు, జపానీయులు మున్నగువారు మనల నపహసింతురనుట నిశ్చయము. బ్రిటిషు ప్రభుత్వమువారు ప్రతి సంవత్సరము కాలనీలలో విశేష ధనము వెచ్చించి, దానికి ప్రతిఫలము పొందగోరుట లేదు. కాలనీల వ్యాపార మంతయు గుత్తగావలెనను దుర్బుద్ధి బ్రిటెను కెన్నడు లేకుండెను. శాంతి సమయములో కాలనీలు కొను సరుకులలో నాల్గవ భాగము మాత్రమే మనము వారికమ్ముచుంటిమి. తాము ఉత్పత్తి చేయు సరుకులలో 2/3 భాగమును యితర

(2 పేజి చూడుడు)

ఆక్రమిత ఐరోపాలో అశాంతి

రుమేనియాలో పోలీసు కాల్పులు

లండను, జనవరి 11:—

రుమేనియా దేశంలో తిరుగుబాట్లను అణచుటకు కొత్తగా అనేక డివిజన్ల సైనికులు సైన్యంలో చేర్చుకోబడ్డారని విశ్వసింపదగిన వార్త డాకరు రేడియోలో యీవాళ తెలుపబడెను. రష్యాలో పోరుచున్న రుమేనియా సేనలందు విశేషమట్టము కలిగిన సమాచారం విని రుమేనియాప్రజలలో అశాంతి ఏర్పడియున్నదనియు, ఒక పట్టణములో అల్లరులుకూడా జరిగి పోలీసులు తుపాకులు ప్రేల్చిరనియు వార్తలు తెలుస్తున్నవి. అనేకమంది అరెస్టుకూడా చేయబడిరి.

బల్గేరియాలో ప్రత్యేక రక్షణ శిబిరాలు

అంకారా, జనవరి 10:—

జర్మను పయనీరుదళము లనేకము బల్గేరియాకు వచ్చియున్నవని యు, వారు టర్కు బల్గేరియాల సరిహద్దుకు సమీపమందు బల్గేరియాయందు 20 మైళ్లలోపల ప్రత్యేకరక్షణశిబిరములను కట్టుచున్నారనియు సోఫియానుండి అంకారాకువచ్చిన ప్రయాణికులు తెలిపిరి.

నార్వేలో ఒక పెద్దమందుగుండుకొట్టు నాశనం

స్టాక్‌హోము, జనవరి 10:—

నార్వేలో ఆస్లోపోర్టుయందు జోమే అనుచోట ఒక పెద్ద జర్మను మందుగుండుకొట్టు కొన్నాళ్లక్రితం ప్రేలి నాశనమైనదని యిక్కడ సమాచారం తెలిసెను. ఈ విధ్వంసకచర్య జర్మనులే చేశారని నార్వే ప్రజల అభిప్రాయం. భూమిలోయుంచే మందుగనులు 700 ఆకొట్టులో నుండెను. ఈప్రమాదంలో అనేకులు గాయపడియుందురని ఎంచబడుచున్నది. విధ్వంసకచర్య జరిగిన తోడనే ఆప్రాంతంలో గల జర్మను సైనికులనే అధికారులు సోదాచేయుటవల్లను పరారియైన కొందరు ఉద్యోగులను పట్టా పోవారు వెదకుచుండినందువల్లను యీచర్య జర్మనులే చేసియుందురనే సూచనను బలపరుచుచున్నది.

జపానుకు వ్యవధి

—(*)—

ఇచ్చినచో యుద్ధం దీర్ఘమగును

ఆస్ట్రేలియామంత్రి హెచ్చరిక

సిడ్నీ, జనవరి 10:—

విదేశవ్యవహారముల మంత్రి డా॥ ఇవాటు గారు నేడు రేడియో ఉపన్యాసమొసంగుచు, జపాను ఆస్ట్రేలియాపై దాడికి గట్టి ప్రయత్నం చేయక తప్పదు. అందుకు ఆస్ట్రేలియా ఉత్తరభాగమున సప్లయిడిపోలను చాల నిర్మించుచున్నామనిరి.

"ప్రస్తుతస్థితితో సంతృప్తిచెందుట ఆత్మవినాశకరము. జపానువారు విశ్రమించరు. దాడి చేస్తునేవుంటారు.

"నిరుడు జనవరిలో కన్నయిపుడు చాల తయారుగనున్నాము. ఏడాది క్రిందట అసాధ్యమనుకునే కార్యాలు యిపుడు సాధించేము. కర్టిను మంత్రివర్గం, ఆస్ట్రేలియా ఒక్క దేశశ్రేయంకొరకే గాక, సంయుక్తరాజ్యాలన్నింటికొరకు పసిఫికు రంగానికి ఆయుధపరికరాలు ఎక్కువ రావాలని కోరుచుండెను. విరామం లేకుండ రావాలి. జపాను స్థిరంగా నాటుకొనుటకు వ్యవధియిచ్చినచో పసిఫికు యుద్ధం దీర్ఘకాలం జరుగక తప్పదు." అని ఇవాటుగారు తెలిపిరి.

జపానుకి గల ప్రతిబంధకాలు

రెబాలురేవులో జపానుశక్తి కేంద్రీకరించుకుంటున్నా, బునాలో మిత్రవిమాన కేంద్రం దిట్టపరచుకొంటున్నందునను అది జపాను కేంద్రాలకు 350 మైళ్లలో యున్నందునను జపానుకూడ భయపడుచునే యుండాలని రూటరుప్రత్యేకవిలేఖరి తెల్పుచున్నాడు. ఇక ఆస్ట్రేలియాపై జపాను దాడిచేసినను చేయకున్నను దానికిఅమెరికా నుండి నౌకామార్గంలేకుండా చేయుటకు టిమూరునుండి న్యూగినీ, సాలమన్సు, సాంటక్రూజు, న్యూహెబ్రిడ్సు, న్యూకాలిడోనియా దీవులన్ని ఆస్ట్రేలియాచుట్టు ఉత్తరాన, దక్షిణాన వున్నవాటిని జపాను వశపరచుకోవలసి యుండును. కోల్పోయిన వాటినే తిరిగి సంపాదించుటకు జపానుతీవ్రకృషిచేయు నని ఎంచవచ్చును.

రెండు జపానునౌకలకు దెబ్బలు

లండను, జనవరి 11:—

ఆస్ట్రేలియా ప్రకటన:—

లీరేవుపై విమానదాడి కొనసాగుచునే యున్నది. మరి రెండు జపాను నౌకలపై సూటిగ బాంబులు పడినవి.

రెబాలు హార్బరులో 5 వ తేదీన 5000 టన్నుల నౌకలను మిత్రవిమానాలు ముంచినవి, 9 జపాను విమానాలను పడగొట్టినవి.

10 వ తేదీ లీరేవుపై మిత్రవిమానాలు బాంబులువేసి కలిగించిన మంటలు 40 మైళ్ల దూరానికి అగుపడినవి. చాలనష్టము కలిగించినవి.

టర్కనగ్రామం మిత్రసేనల వశమయ్యెను.

మహ్మద్ ప్రవక్త వంశస్తుడు

యుద్ధంలో చేరియున్నాడు

లండను, జనవరి 9:—

మహ్మద్ ప్రవక్త వంశస్తుడు మహ్మద్ శిబ్లిని ఆను నతడు ఉత్తర ఆఫ్రికాలో మన మిత్రసేనల పక్షమై పోరాడుచున్నాడని మొరాకో రేడియో యివళ చెలిపెను. అతడరబాబ్‌లో మిత్రసేనల ప్రధానకార్యాలయమందు భాషాంతరకుడై యున్నాడు.

అమ్మకము భారీగా జరుగుచున్నది

సంక్రాంతి అమ్మకములు

చీరలు, ధోవతులు, అంగవస్త్రములు, పర్టింగులు, తువాళ్లు, ప్రింటెడ్ గుడ్డలు, వగైరా, వగైరా.

మంచి స్టయిల్సులో నాణ్యమైన రకములు - అందమైన డిజైనులు మావద్ద శ్రేష్ఠమయిన దుప్పట్లు కలవు - వాటిని వాడిచూడుడు.

మా అమ్మకపు యెంపోరియములలో ప్రదర్శింపబడియున్నవి

1. 2/38 పైక్రాఫ్టు రోడ్, ట్రిప్లికేను, మద్రాసు.
2. 319, మెయిన్ రోడ్, రాజమండ్రి.
3. 47-48, బజార్ వీధి, బెజవాడ.
4. 11/471, మెయిన్ రోడ్, తెనాలి.
5. ట్రంకురోడ్, నెల్లూరు.
6. 440, బెంగుళూరురోడ్, బళ్లారి.
7. ఇ. కృష్ణస్వామి సత్రంవద్ద, కర్నూలు.
8. 98, లాంగ్ బజార్ రోడ్, వెల్లూరు.
9. 347, బజారువీధి, సేలం.
10. 10/31, బిగ్ బజార్ రోడ్, కోయంబత్తూరు.
11. బజారువీధి, కుంభకోణము.
12. 13, తేరడి కడైవీధి, తిరుచునాపల్లి.
13. మిఠాయిబజారు, కాలికట్.
14. 1, నవాబ్ ఖాన్ వీధి, మధుర.
15. స్టాల్-7, తిరునల్వేలి డిస్ట్రిక్టు యిండస్ట్రియల్ మ్యూజియం.
16. బి అండ్ సి మిల్సు ప్రదర్శనశాలలు, రత్తెన్ బజారు, మద్రాసు.

మద్రాసు హ్యాండ్‌లూం వీవర్సు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివు సొసైటీ, లిమిటెడ్,

1/159, మౌంట్ రోడ్, మద్రాసువారి ప్రకటన.

"హెచ్.ఎం.వి." రికార్డులలో వాహ్నీ భక్త పోతన పాటలు



"హిస్ మాస్టర్స్ వాయిస్"

"హెచ్. ఎం. వి." ఉక్కు సూదులు

చిల్లరవ్యాపారానికి నిర్ణయించిన వెల 200 నూదులుగల డబ్బి 1-కి రూ. 1/8/0 మాత్రమే.

ప్రకటన

కడప జిల్లా కామలాపురము తాలూకా వలసపల్లె గ్రామములో యుండు సేవిరెడ్డి గంగిరెడ్డి కొమారుడు వెంకటరెడ్డి 4 సంవత్సరములుగా పిచ్చిచే బుద్ధిస్వాధీనములో లేకయున్నాడు. ఇతనికి అప్పులు ఇచ్చి ఎవరైనా ఇతనివల్ల ప్రోనోట్లు, ఆయకపు పత్రములు వ్రాయించుకొనినచో అవి చెల్లనేరవు అని తెలిసేది.

కడపజిల్లా, 6-1-43. } బూచుపల్లె లక్ష్మిరెడ్డి, చిలమకూరు గ్రామం.

టెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1943-44 సంవత్సరమునకు గుంటూరు జిల్లాబోర్డు ఆఫీసుకు బోర్డువారి యాజమాన్యము క్రిందయున్న అన్ని ఆఫీసులకు స్టేషనరీ వస్తువులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 27-1-43 తేదీ సాయంత్ర 4 గం॥ వరకు గుంటూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారిచే గాని వారు నియమించిన వారిచే గాని గుంటూరు జిల్లాబోర్డు ఆఫీసులో తీసుకొనబడును. కావలసిన, స్టేషనరీసామగ్రి జాబితాలు టెండరు షరతులు పోస్టుద్వారా పంపుటకు అయ్యేఖర్చు రు 0-3-0 మూడు అణాలు పోస్టుబిళ్లలద్వారా పంపినవారికి మాత్రమే సప్లయి చేయబడును.

గుంటూరు జి॥ బో॥ ఆఫీసు 7-1-43. } స్పెషల్ ఆఫీసరు.

నోటీసులు

మద్రాసు స్మాల్ కాజుకోర్టు

ఎస్. సి. ఎస్. నెం. 4859 ఆఫ్ 1942.

వాదులు:—ది ప్రీమెన్ ఆఫ్ ఇండియా (మద్రాసు), లిమిటెడ్.

ప్రతివాది:—కొణకంచి వెంకటేశ్వర్లు న్యూస్ ఏజంటు, ఉండి.

ప్రతివాదియొక్క ఏజన్సీ అంతమనుపరికి బాకీయున్న రూ. 194/-లు ఖర్చులతో రాబట్టుకొనుటకు తేబడిన పైదావా ది 23-1-1943 వ తేదీన ఉదయం గం. 11 లకు మూడవకోర్టులో విచారణకు రానున్నది. ప్రతివాది గనుక, సదరు తేదీన హాజరు కానిచో దావా పరోక్షముగ డిక్రీ యివ్వబడును.

మద్రాసు, 7-1-1943. } వి. సి. గోపాలరత్నం, వి. కె. పార్థసారథి, వాదులతరఫు అడ్వొకేట్లు

శ్రీకాకుళం సబుజడ్జివారి కోర్టులో

A. S. 25/42.

Between,

అప్పిలెంటు:—ప్రియా చిన్నఅప్పడు.

And

రెస్పాండెంట్లు:—ఆరంగి లక్ష్మీనారాయణ వగైరాలు.

పై నెంబరు అపీలు 6-వ రెస్పాండెంటు యగు పీతాంబరసాహుకు నోటీసులు చేసే నిమిత్తం తే 21-1-43 దీకి వాయిదా వేసినారు. పైనెంబరులో ఆక్షేపణలు వున్న యెడల వాయిదానాడు గం 11 లకు పై కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల వారి పరోక్షమున సదరు అపీలు తీర్మానించబడును.

పి. సీతారామయ్య, 24-12-42. అడ్వొకేటు.

శ్రీకాకుళం సబుకోర్టులో

A. S 50/42

అప్పిలెంట్లు:—ప్రభా సూర్యనారాయణ గారు వగైరా.

రెస్పాండెంట్లు:—అబ్బూరు రామమూర్తి గారు వగైరా.

3 రెస్పాండెంటు అబ్బూరుసూర్యనారాయణ
4 ,, యీ హనుమంతరావు
5 ,, యీ బాలగంగాధరతిలక్

ఖ్న 3 రుకు అప్పీలు నోటీసు

ఈ నెంబరులో సోంపేట D. M. C. file O.S. 70/41 రు తీర్పుపైని అప్పిలెంట్లు పై నెంబరు పైకోర్టులో అప్పీలు దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తం తే 20-1-43 దికి వాయిదా పడినది. పై వాయిదానాటికి పైకోర్టువారియెదుట మీరు హాజరై మీ ఆక్షేపణ తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు అప్పీలు తీర్మానించబడును.

శ్రీకాకుళం ఆకెళ్ల చిన్నవెంకటశాస్త్రి 31-12-42 | అప్పిలెంట్లు తరఫు అడ్వొకేటు

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ పుష్య శు॥ షష్ఠి 1943 సం॥జనవరి 12 మంగళవారం

మం॥ మ ఉ 7-23 సప్తమి తె 6.22 ఉ భా రా 7-26 వర్జ్యం శేషం ఉ 6-57 కు.

శు॥ అష్టమి జనవరి 13 బుధవారం

బు॥ అ తె 5-56 రే రా 7-23 వర్జ్యం ఉ 7-24 మొ 9-0 కు.

ఆంధ్రపత్రిక

1943-వ సం॥ జనవరి 11 తేది సోమవారము

బ్రిటిషువాగ్దానాలు

వాక్చాతుర్యంలో బ్రిటిషు రాజ్యాంగవేత్త లందరూ ఆరితేరిన చేతులు. వీరిలో ఒక్కొక్కరిది ఒక్కొక్క ధోరణి. ఈ ధోరణి అన్యులందరికీ అన్నివిధాలుగ అర్థం అవుతుంటుంది. కాని, వీ టన్నిటికీ అంతరార్థం వొక్కటే నని బ్రిటిషువారు మాత్రం ఎరుగుదురు. బ్రిటిషు సామ్రాజ్యాన్ని గురించీ, భారతభవిష్యత్తును గురించీ చర్చిల్, ఎమెరీప్రభృతులిదివరకో ధోరణిలో మాట్లాడారు. అవే భావాలను కొంచెం భిన్నమైన పద్ధతిలో బ్రిటిషు దేశాంగమంత్రి హెర్బర్టు మారిసన్ గారు నిన్న న్యూ కాసిల్ లో ప్రకటించారు. 'మాకున్నదానిని మేం వదులుకోం. బ్రిటిషు సామ్రాజ్యవిచ్ఛిత్తికోసం నే నీ పెత్తనం వహించలేదు' అని బ్రిటిషు ప్రధానామాత్యుడు చర్చిల్ అన్నమాటలకూ, 'యుద్ధానంతరం అడగటమే తడవుగా ఇండియా సంపూర్ణస్వపరిపాలనను అందిపుచ్చుకోవచ్చు' అని మారిసన్‌గారాడిన మాటలకూ, పైకిమాత్రం భేదం కనిపిస్తూ వున్నా, అంతరంగంలో వుభయులవుద్దేశంకూడా వొక్కటే ననడానికి సందేహం లేదు. 'యుద్ధానంతరం స్వపరిపాలన యివ్వటానికి సిద్ధంగా వున్నామ'ని తొలిప్రపంచయుద్ధంలో లాయడ్‌జార్జి ప్రభృతులు ఎందరు ఎన్నెన్ని వాగ్దానాలు చెయ్యలేదు? సంపూర్ణస్వపరిపాలన కాదుగదా చివరకు అధినివేశ స్వాతంత్ర్యమైనా మనకుఅబ్బిందా? పైపెచ్చు, ప్రస్తుతమున్న నిరంకుశ పరిపాలనా విధానమే 'అమలులో వుండే అధినివేశ ప్రతిపత్తి'గా (Dominion Status in action) బ్రిటిషు రాజనీతి విశారదులు పేర్కొని వుండలేదా? అడగవలసిన పని లేకుండానే సంపూర్ణస్వపరిపాలనను భారతీయులు పొందటానికి యుద్ధమొక్కటే ప్రతిబంధకమైనట్లయితే ముమ్మరంగా యుద్ధం జరుగుతున్న సందిగ్ధావస్థలో చర్చిల్ మంత్రి బ్రిటిషు, ఫ్రెంచి దేశాల సమాఖ్యను ఎలా సూచించెనో? అంతవరకెందుకు, యుద్ధముగియటంతోటే భారతస్వపరిపాలనకు అభ్యంతరం లేనట్లయితే అట్లాంటిక్ ప్రణాళికలోని సూత్రాలు భారతదేశానికి వర్తించవని బ్రిటిషు ప్రధానామాత్యు డనవలసిన పనే ముంది? బ్రిటిషు యుద్ధాశయాలను గురించి ఏవేవో ఆశలు పెట్టుకున్న పరాధీన ప్రజలు చర్చిల్ మంత్రి మాటలకు అచ్చెరువొందలేదా? ఆత్మరక్షణకై జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించవలసిందని భారతీయులు కోరిన సహేతుకమైన కోర్కెకు బ్రిటిషు ప్రభుత్వం 'ససేమిరా' అన్నప్పుడు యుద్ధానంతరం సంపూర్ణస్వపరిపాలన ఒక్కసారిగా వూడిపడుతుందని భారతీయులు నమ్మటానికి వీలుందా? ఈ విషయంలో చర్చిల్‌గా రొక్కరే మర్మమూ, మొహమాటమూ లేకుండా బ్రిటిషు ప్రభుత్వంయొక్క అంతరంగాన్ని బయటపెట్టగలవారన్నీ, తక్కినవారందరూ నాలిక మడతబెట్టి మాట్లాడేవారనీ భావించడంలో కూడా ఆశ్చర్యం లేదు.

బ్రిటిషు వలసరాజ్యాల విధానాన్ని గురించి మారిసన్‌గారు విపులంగా మాట్లాడుతూ ఈవిధానంలో కొన్నిలోపాలున్నప్పటికీ మొత్తం మీద బ్రిటిషుపరిపాలన వలసరాజ్య ప్రజలకు వరప్రదానమే నని తేల్చారు. బ్రిటిషు పరిపాలనవల్ల ఈ పరాధీనజాతు లన్నీ అనాగరకమైన ప్రాథమికావస్థలో నుంచి బయటపడి సర్వతోముఖమైన అభివృద్ధిని చెందినవన్నారు. తక్కిన దేశాలమాట ఎలావున్నా, నాగరికత అనేదే పాశ్చాత్యులకు అపూర్వవస్తువుగా ఉన్నస్థితిలో నాగరికాగ్రగణ్యమైనెగడిన భారతదేశానికి మారిసన్‌గారిమాటలెంతమాత్రామూ వర్తించవు. ఒకవేళ అజ్ఞానాంధకారంలో మునిగివుండే భారతీయులను బ్రిటిషువారే ఉద్ధరించారని మాటసామెతకు అంగీకరించినప్పటికీ, దాదాపు రెండువంద లేండ్లు రాజ్య మేలిన తరవాత నైనా భారతీయులు గానీ, తదితర ఆసియాఖండజాతులు గానీ స్వపరిపాలనకు అర్హులు కారా? రాజకీయముగ వీరి కింకనూ మైనారిటీవదల లేదన్నప్పటికీ, వీరి ఆర్థిక, సాంఘికస్థితు లేమైనా చక్కబడినవా? 'దాదాపు వలసరాజ్యాలన్నిటిలో నూ అధికసంఖ్యాకుల మొత్తం రాబడి ప్రజలకు కడుపునిండా కావలసిన తిండికి సరిపోదు' అని 1938 లో ప్రభుత్వంవారిచే నియమించబడినసంఘమే ప్రకటించింది. బ్రిటిషువారిదృష్టిలో వలసరాజ్యాల ప్రజలు మానవమాత్రులు కూడా కారు. దక్షిణాఫ్రికా, తూర్పు ఆఫ్రికా, జాంజిబారు, మలయా, మారిషస్ దీవులలోని భారతీయుల దుస్థితే ఇందుకు ప్రబల నిదర్శనం. ప్రత్యక్షప్రమాణాలిన్ని కనిపిస్తూ వుండగా, బ్రిటిషు పరిపాలనాప్రాశస్త్యాన్నిగురించి మారిసన్ ప్రభృతులెంతెంత స్తోత్రపాఠాలు చదివినా ప్రయోజనం లేదు. పాలితజాతులకు తాము ధర్మకర్తలమనే భావం విడనాడనంతవరకూ బ్రిటిషురాజ్యాంగవేత్తల మాటలకు వీసమంతైనా విలువ వుండదు.

లిబియాయుద్ధం

సఫాక్సువైదాడినిరోధం

లండను, జనవరి 10:—

ఉత్తరాఫ్రికాలో ఫ్రెంచి అధికారవర్గమువారి ప్రకటన ఆదివారం మొరాకో రేడియోలో తెలుపబడిన ప్రకారం, సఫాక్సు ప్రాంతములందు ఆక్షరాజ్యపు టాంకుల ఆకస్మికదాడిని "మహారాతూర్పు భాగమునందు మన సేనలు టనోటు మెలెటు టేటాసినెటులను ట్రిపోలిటానాలో పట్టుకొనిరి. టునూసియాలో పిచానుకు ఈశాన్యప్రాంతమునందు మరో జర్మనుదాడి నిరోధింపబడి ఒక శిబిరంలోనుండి శత్రుసేన తరిమివేయబడినది. నిన్నటిదాడిలో శత్రువు మూడు టాంకులను గోల్పోయెను. కైరోవాకు పడమరను, పొంటుడుఫాసువద్దను విమానయుద్ధాలు జరిగెను.

మిత్రసేనల పురోగమనం

బర్లిను, జనవరి 10:—

"టూనిషియాలో పొంటుడుఫాసువద్ద జజెల్బాబుచేరువను శత్రుసేనలు ఎక్కువగ అగపడినవి. అవి తూర్పునకు వస్తున్నవి శత్రువులు పురోగమనదాడి చేయదలచినవుంది" అని జర్మనువార్త ప్రకటించెను.

అహమదాబాదులో పోలీసుకాల్పు

పోలీసుస్టేషనువద్ద బాంబు

డిల్లీలో అరెస్టులు

(అసోసియేటెడ్ ప్రెస్)

అహమదాబాదు, జనవరి 10:—

వెనుక బొంబాయిరాష్ట్రమునం దేర్పడిన కాంగ్రెసు మంత్రివర్గమువారు తమ హయాములో అహమదాబాదులో వక లేబరు వెల్‌ఫేరు సెంటరు నేర్పరచిరి. ఆ సెంటరు కట్టడములో నేడురాత్రి వక బాంబు ప్రేలి మంటలు లేచినవి. పైరు బ్రిగేడువారు వచ్చి మంటలను చల్లార్చిరి.

నేడు లాన్సువాడా పోలీసుస్టేషనువద్ద మరివక బాంబు ప్రేలినది. ఎవరికిని గాయములు తగులలేదు.

నేడు అహమదాబాదులో ప్రజలు చాల వీధులలో పోలీసువారిమీద రాళ్లను విసరిరి. ఖాడియాచారు రస్తావద్ద పోలీసువారు తుపాకులను కాల్చిరి. వకనికి తుపాకిగుండు తగిలినది. అతనిని హాస్పిటలుకు తీసుకొని వెళ్లిరి. అతడక్కడ చనిపోయెను.

సభలో అరెస్టులు

కరాచీ, జనవరి 10:—

నిన్న సాయంకాలము కరాచీలో రాంబాగులో సభజరిగినది. పోలీసువారాసభలో ఎనిమిదిమందిని అరెస్టుచేసిరి.

ఊరేగింపు - అరెస్టులు

ఢిల్లీ, జనవరి 9:—

నేడు నలుగురు కాంగ్రెసునాయకులు కాంగ్రెసు జండాలను పట్టుకొని ఢిల్లీలో ఊరేగింపుతో బయలుదేరిరి. వారినందరిని పోలీసువారు అరెస్టు చేసిరి.

పరారీ అయినవారి అరెస్టు

సంయుక్తరాష్ట్రములనుండి కొందరు కాంగ్రెసువారు పరారీ అయిరి. వారిపేర్లను సంయుక్తరాష్ట్రముల దొరతనమువారు ప్రకటించిరి. వారిలో నలుగురు ఢిల్లీ వచ్చిరి. ఢిల్లీ పోలీసువారు నేడు వారి నందరిని అరెస్టుచేసిరి. (యు. ప్రె.)

మీరందరు మళ్లీ కలకత్తా వెళ్లండి

కలకత్తానుండి వచ్చినవారికి ఒరిస్సాప్రభుత్వం సూచన

కటకం, జనవరి 10:—

ఇటీవల కలకత్తా నగరమునందు జపాను విమానములు బాంబులను వేయుటవలన కలకత్తాలో పనులను చేయుచున్న ఉత్కళ ప్రజలకొరకు కలకత్తానంచి తమ యిళ్లకు వచ్చివేసిరి. వీరికి సలహాయిచ్చుచు ఉత్కళ ప్రభుత్వమువారిటుల నొకప్రకటన చేసిరి.-

"ఉత్కళ ప్రజలలో కలకత్తా కార్పొరేషనువారికింద పనిచేయుచున్నవారు వెంటనే పనిలోచేరనిచో వారిని తాము మరల పనిలో చేర్చుకొనమని కలకత్తా కార్పొరేషనువారు ప్రకటించిరి. కలకత్తాలో దుకాణములనుపెట్టి ఆహారపదార్థముల నమ్ముచున్న ఉత్కళులు కొందరుగూడ కలకత్తాను వదలిపోయిరి. వీరు మరల జెంటనే కలకత్తా వచ్చి తమ దుకాణములను తెరువనిచో ఆ దుకాణములను తామే తెరచెదమని కలకత్తా పోలీసు అధికారులుప్రకటించిరి. కనుక కలకత్తాలో స్థిరమైనవసులు గలవారును వర్తకము చేయుచున్నవారును అయిన ఉత్కళులందరును వెంటనే కలకత్తా వెళ్లవలెను. లేనిచో వీరి కథికమైనవస్తువు కలుగుట నిశ్చయము."

విశాఖపట్టణము చిటగాంగు విమానదాడులు

భీమా క్లెయిముల పరిష్కారము

ఢిల్లీ, జనవరి 9:—

విశాఖపట్టణములోను, చిటగాంగులోను వార్డెన్లకు భీమాలను చేసినవారు యీ రెండు స్థలములలోను జపాను విమానములు బాంబులను వేయుటవలన తమకు కలిగిన నష్టమునకు పరిహారము నియ్యవలెనని యిండియా ప్రభుత్వపు అధికారులకు దరఖాస్తులను పంపిరి. అసెసరులరిపోర్టు లిపుడు దొరతనమునకు చేరినవి. దొరతనమువారు తమ నిర్ణయములను త్వరలోనే ప్రకటించెదరని తెలిసినది. (యు. ప్రె.)

కాగితాల కరవువల్ల పరీక్షల ఆపుదల

లక్నో, జనవరి 10:—

సంయుక్తరాష్ట్రములలో గోరఖపూరులో కాగితములు దొరకుటలేదు. అందువల్ల చాల విద్యాశాలలవారు వార్షికపరీక్షలను ప్రస్తుతము నిలిపివేసిరి. మరికొందరు వాగ్మూలముగానే పరీక్షలను జరుపుటకు నిశ్చయించిరి.

ట్రిపోలివిమానాశ్రయంపై బాంబులు

ఐదుగ్రామాలపై మిత్రవిమానదాడులు

లండను, జనవరి 10:—

నిన్నటిరోజున లాగొలెట్టి, సూసి, గేబ్సు, సఫాక్సుపురములపై బాంబులు వేసినట్లు మొరాకోరేడియో రాత్రి ప్రకటించెను. గత 5 రోజులలో కైరోవాను ఐదుసార్లుబాంబు చేయబడెను.

అమెరికా విమానాలు నిన్న పగలు ట్రిపోలికి పదిమైళ్లదూరంలో నున్న విమానాశ్రయంపై దాడిచేసి భవనములను పెడ్డులను నాశనంచేసినవి. ఒక సైనికకేంద్రంపై గూడ బాంబులు పడినవి. శత్రువిమానాలెదురొక్కంటే వాటిని చెడగొట్టి తిరిగి వచ్చినవి.

విమానదాడులు

కైరో, జనవరి 10:—

జనవరి 8 తేదీ రాత్రి ట్రిపోలిటానాలో ముఖ్యమయిన శత్రువిమానాశ్రయమగు కొస్టెలు జెనిటోపై బాంబులు వేయబడెను. తీవ్రమగుదాడి ఆశ్రయంపైనేగాక దాని దారులు, రోడుమార్గాలపైన గూడ జరిగెను.

మన జంకరు 88 రకం ఫైటరు టూనిసులో పడిపోయినదానిని శత్రువులు మనపై ఉపయోగించుట కనబడెను. దాని బట్టి వారి విమానశక్తి ఎంతతగ్గిందో తెలుసుకోవచ్చును.

రోం ప్రకటన

రోము, జనవరి 10:—

వాతావరణం బాగులేనందున ఉత్తరాఫ్రికాలో అన్ని రంగములందు యుద్ధచర్యలకు నిరోధం కలిగిందని ఇటలీప్రకటన తెల్పుచున్నది.

చైనా యుద్ధం

అస్సామీ, హోనానులలో జపానీయుల విజయము

బొంబాయి, జనవరి 10:—

పశ్చిమ అస్సామీలో జాంకింగుకు ఉత్తరముగా 8నుండు టంగ్ చెంగును శత్రుసేనలు దాడిచేసి జనవరి 4 వ తేదీని నగరములో ప్రవేశించెననియు ఆసేన లింగా ఉత్తరము వైపు వెళ్లుచున్న వనియు నిన్న రాత్రి చుంగింగు రేడియో తెలిపెను. సోవానుకు ఉత్తరముగా పోరుజరుగుచుండెను. పశ్చిమ అస్సామీలో సూసూయింగులో నుండి శత్రుసేన అక్కడికి యీశాన్యమున నున్న డైహోను జనవరి 2 వ తేదీని ప్రవేశించెను. శత్రుసేనలు మూడుశాఖలుగా ఆ నగరమునకు తూర్పునుండి ఉత్తరమునుండి పుకోగమించెను. నగరరక్షకులు శత్రుసేనకు పోరు నాపిరి.

చైనాసేనల విజయం

చైనీయులు లిహోంగును తిరిగి ఆక్రమించుకొన్న తరువాత స్లిహోంగు, లిమోచాచిల వద్ద శత్రుశేషమును జనవరి 2వ తేదీని అణచివేసిరి. ఆప్రదేశము ప్రశాంతముగ నున్నది.

హోనురాష్ట్రపు ఆగ్నేయభాగమున గల జపానీయసేనలు యీశాన్యవైపుగా ముందుకువెళ్లు పాంగ్‌టంగును పట్టుకొని జనవరి 7వ తేదీ సాయంత్రం కుషీని ప్రవేశించెను. చైనీయప్రతిఘటన యుండుటచూచి జపానీయులు ఉత్తరముగా మరికొంతదూరము వెళ్లయత్నించకుండా పశ్చిమమునకు తిరిగి జనవరి 8వ తేదీ ఉదయమున క్వాంగ్‌చంగ నగరముపై దెబ్బ తీసిరి. పోరుసాగుచుండెను. జపానీయ శ్రేణుల వెనుకభాగమున వ్యవహరిస్తుండిన చైనీయదళాలు శత్రువుకు నష్టం కలిగించయత్నించెను.

జపానుసేనల నష్టం

హూపే, హూనానులసరిహద్దులో షీన్ ఉత్తరమున జరిగిన పోరులో చైనీయులు 1000 మంది జపాను సైనికులను నష్టపరచిరని యీ వార్త చైనీయ యుద్ధకార్యాలయము ప్రకటన తెలిపెను. హైహూనుండి తూర్పుగా వస్తున్న జపానీయ సేనలను చైనాసేనలు వెనుకకు నెట్టెను. ఉత్తరముగా వెళ్ళుచున్న జపానీయసేన మాత్రం ముందుకు సాగుచున్నది. సుమారు 3000 జపానీయులు ఆశ్చర్యదళముతో సహా హూపేనుండి తూర్పుగా పోవుచున్నారు. పాంగ్ చెంగునుండి కొంత సైనికసాహాయ్యం బడసినమీదట ఒక జపానీయదళము జనవరి 8 తేది హాంగ్‌చాన్ పట్టణము ప్రవేశించెను.

జిరో, డిగాల్ గార్ల సంధించు వార్త

లండనులో ధృవపడలేదు

లండను, జనవరి 10:—

జనవరి మాసములోగా జనరలు జిరోగారు డిగాల్ సేనానిని కలుసుకొంటారని వెలువడినవార్త లండనందు పోరాట ఫ్రెంచి వర్గాలలో ధృవపడలేదని స్వతంత్ర ఫ్రెంచి వార్తాసంఘం దెలుపుచున్నది. సమాధాన వ్యవహారాలు మార్పులేక యున్నవి.

భారత ఆహార సమస్య

జాతీయప్రభుత్వం ఏర్పడినగాని పరిష్కారంకాదు

ప్రొఫసర్ గంగూలి అభిప్రాయం

(మా ప్రత్యేక విలేఖరి)

లండను, జనవరి 11:—

లైనాల్డ్సు న్యూసుప్రతినిధి నేడు లండనులో ప్రొఫెసరు ఎస్. గంగూలీగారిని కలుసుకొని యిండియాలో ఆహారపదార్థముల కరవును గురించి ప్రశ్నించగా, వారిటులచెప్పిరి.

ఇండియాలో ప్రజల జాతీయప్రభుత్వ మేర్పడవలెను. జాతీయ ప్రభుత్వముమీద ప్రజలకు సంపూర్ణవిశ్వాస ముండును గనుక వారుమాత్రమే యిండియాలో ఆహార సమస్యను పూర్తిగా పరిష్కరించ గలుగుదురు. "ఇండియాలో పంటలు పండలేదు. ఇతర దేశములనుండి ఆహారపదార్థములు యిండియాకు వచ్చుటకు వీలులేదు. వర్తకులు సరుకులను దాచివేసి రహస్యముగా హెచ్చు ధరలకు అమ్ముచున్నారు." అని యిండియాలోని ప్రభుత్వోద్యోగుల ప్రోత్సాహము వలన కొందరు లండనుకు వార్తలను పంపుచున్నారు.

ఆహారపదార్థముల ఉత్పత్తి, వాటిని ప్రజలకందరికిని అందజేయుట, ధరల పరిశీలన మొదలైన అన్ని విషయములలోను యిండియా దొరతనమువారు చాల పొరబాటులను చేసిరి. ఈసారి యుద్ధము ప్రారంభము కాగానే బ్రిటను దేశములో దొరతనమువారు ఆహారమంత్రివర్గం నేర్పరచిరి. ఇండియా దొరతనమువారు ఇండియాలో యిట్టి మంత్రివర్గమును నేర్పరచలేదు. ఆహారపదార్థములను అన్ని రాష్ట్రములకును సప్లయిచేయునట్టి యేజెన్సీలలో చాల అధికమైన లోటుపాటులున్నవి. మీరు వర్తకులమీద అధికారులు సరియైన నిఘాను యేర్పరచలేదు. ఆహారపదార్థముల ధరల పరిశీలన అన్ని రాష్ట్రములలోను వకతీరిగా యేర్పరుపబడలేదు. అన్ని రాష్ట్రములలోను రేషనింగు పద్ధతిని యేర్పరచి యుండలేదు. ఒక రాష్ట్రములో పదార్థముల కఱవు కలుగగానే ఆ రాష్ట్రీయ దొరతనమువారు తాత్కాలికముగా అతుకుల బొతుకుల యేర్పాటులను మాత్రమే చేయుచున్నారు.

ఉత్పత్తి అధికము కావలెను

ఇండియాలో ప్రధానములైన ఆహారపదార్థముల ఉత్పత్తి చాల అధికమగుటకు తగినయేర్పాటులను చేయవలెను, అని 1928 లో రాయలు అగ్రికల్చరలు కమీషనువారు యిండియా దొరతనమువారికి రాష్ట్రీయ దొరతనములవారికిని గూడ తెలియజేసిరి. గాని 1928 తరువాత వీటి ఉత్పత్తిలో కలిగిన అభివృద్ధి సంతృప్తికరముగా నుండలేదు. వ్యవసాయ పరిశోధక శాఖను యేర్పరచవలెననిగూడ రాయలు కమీషనువారుపదు సూచించిరి. ఇండియా దొరతనమువారు కమీషనువారి సూచనను అమలులో పెట్టుటకెట్టి ప్రయత్నమును చెయ్యలేదు.

ఇండియాలో ఆహారపదార్థముల సమస్యను చక్కబరచుటకు ఇండియాలోని నాయకులె వెంటనే పూనుకొనవలెను."

విమానదాడులవలన నష్టపడినవారి సహాయనిధి

విమాన దాడులవలన నష్టపడిన భారతీయుల సహాయముకొరకు లండనులో యిండియా హైకమీషనరుగానున్న సర్ అజీజులుహకుగారు లండనులో మరివక నిధిని యేర్పాటుచేసిరి.

మారిసన్ ప్రకటన

(1-వ పేజి తరువాయి)

దేశములకు పంపుటకు మన పెట్టి ఆటంకములు కలిగింపలేదు. తమకు కావలసిన వస్తువులలో 100 కి 8 వంతులు మాత్రము బ్రిటిషువారు దిగుమతి చేసుకొనిరి. కాలనీ లన్నిటిలోను పెట్టుబడి పెట్టిన ధనము కంటెఎక్కువగా బ్రిటిషువారు యెక్కువ ద్రవ్యము పెట్టుబడి పెట్టిరి. బ్రిటిషు ఆఫ్రికాలో పెట్టుబడి పెట్టిన ధనముకంటె బ్రిటిషువారు డచ్ ఈస్టిండీసులో యెక్కువ ధనము పెట్టుబడిపెట్టిరి. శాంతి సమయములో సింహళమునందలి రబ్బరుతోటలవారు తాము ఉత్పత్తిచేసిన సరుకులలో విశేషభాగము అమెరికాకు పంపుచుండిరి. బ్రిటనకు పంపురబ్బరు, తగరముకంటె మలయా నాల్గురెట్లు అమెరికాకు పంపుచుండెను. ఇతర గొప్పదేశములుగూడ వ్యాపారములో బ్రిటిషువారవలంబించుచుండిన ఉదారపద్ధతుల నవలంబించియుండినచో ఈ యుద్ధమునకు కారణమైన ఆర్థిక దుస్థితి యెన్నటికిని కలిగియుండెడిదిగాదు.

ఇంకా ఉదారపద్ధతుల నవలంబించిన బాగుండెడిది

కాలనీల పరిపాలనమును మనము ఉదారబుద్ధితోను, దాక్షిణ్యభావముతోను, న్యాయబుద్ధితోను కొనసాగించుచుంటిమి. మనమవలంబించుచుండిన నిర్మాణాత్మకమగు సాంఘిక, ఆర్థిక విధానములు గూడ తత్తుల్యముగానుండినచో నెంతయో బాగుండెడిది. కాలనీలు చాల అభివృద్ధియయ్యెననియు యీ అభివృద్ధివలన కాలనీల ప్రజలు చాల లాభపడిరననియు నేను బాగుగా నెరింగియున్నాను. కాని కాలనీల ప్రజల ఆర్థిక జీవనమును క్రమపరిచి, కాలనీల ప్రజలకు సుఖజీవనము కలుగజేయుటకు మనము త్వరితంగా గట్టి ప్రయత్నములు చేయకపోతిమి. కాలనీలను కాలనీల ప్రజల లాభమునకే పరిపాలించు సిద్ధాంతమును మనమిప్పటికంటె బాగుగా ఆచరణలోనికి తీసికొని రావలసియున్నది. ఇతరదేశముల అవసరములకును కాలనీల ప్రజల అవసరములకును సంఘర్షణ యేర్పడినప్పుడు, కాలనీల అవసరములనే మనము ప్రధానముగా నెంచవలెను. పైన్రేటు కంపెనీలు తమ వాటాదారులకు మాత్రమే బాధ్యులుగా నుందురు. పరిగా అభివృద్ధికాని ప్రజల ఆర్థికభవిష్యత్తును మనము బలీయమగు నీ కంపెనీల చేతులలో వదలరాదు.

ఇతరదేశములతో సహకారము

యుద్ధానంతరము మనము నిర్వహింపవలసిన పనులను, బాధ్యతలను యితరులతో కలిసి నిర్వహింప గలమని ఆశించుచున్నాను. అవసరము వచ్చినప్పుడు మనకు సలహా నిచ్చుట మాత్రమేగాక, బాధ్యతలను గూడ తెలచాల్చి, అందువలన కలుగు లాభములనుగూడ పొందువారుందు రని ఊహింపవచ్చును. యుద్ధానంతరము ఎంత గొప్ప దేశమైనను ఒంటరిగా తన భద్రతను కాపాడుకొనజాలదు. బ్రిటిషు కామనువెల్తు నిలువవలెనన్న యుద్ధానంతరము ఒక్క కాలనీలు మాత్రమేకాక, కామనువెల్తంతయు ఉదారభావములపై నాధారపడు అంతర్జాతీయ సహకార పద్ధతుల నవలంబింపవలసి యున్నది. ఇట్లుగాక అవివేకముగా లభ్దిన్నమస పద్ధతుల నవలంబించుచో బ్రిటిషు కామను వెల్తు విచ్ఛిన్నమగుట నిశ్చయము. బ్రిటిషు సామ్రాజ్యానికి రక్షణ మేర్పడవలెనన్న సమష్టిరక్షణ సూత్రమును అంగీకరింపక తప్పదు.

'స్టాండర్డు' గుడ్డ స్కీము

ఈ నెలాఖరుకు నిర్ధారణయగును

ఢిల్లీ, జనవరి 10:—

బట్టలధరలకు ప్రమాణము నేర్పరచు విధానము యీ నెలాఖరుకు నిర్ధారణయగును. రాజప్రతినిధి కార్యసంఘములో వాణిజ్య శాఖాసభ్యుడు ఈ నెలలో బొంబాయిలో బట్టలమిల్లుల యజమానులతో దీనిని గురించి ఆలోచించును. ప్రస్తుతము బట్టల ఎగుమతిలో సగమువంతు తగ్గించబడును. ఈ ఎగుమతిలో మరికొంత యింకను తగ్గించబడును.

బెంగాలులో యేర్పాటులు

"బెంగాలులో నిజముగా బట్టలులేక కష్టపడుతున్న ప్రజలకందరికిని బట్టలను సమకూర్చుటకు మీ రొకసంఘము నేర్పరచవలెను. ఈ బట్టలను వర్తకులు రహస్యముగా హెచ్చుధరలకు అమ్ముటకు వీలులేకుండునట్లు తగిన కట్టుదిట్టములను చేయవలెను." అని బెంగాలు దొరతనమువారు బెంగాలు మిల్లుల యజమానులసంఘమువారికి వ్రాసిరి. బట్టలను బీదవారికి తక్కువ ధరలకు అమ్ముటకు యీ సంఘమువారు ప్రత్యేకముగా ఒక విధానమును సిద్ధపరచిరి. ఇపుడు యిండియాదొరతనమువారు అన్నిరాష్ట్రములలోని మిల్లుల యజమానుల సంఘములవారితోను ఆలోచించి "స్టాండర్డు క్లాతు" స్కీమును సిద్ధపరచుచున్నందున, బెంగాలు సంఘమువారు తమ విధానమును వదలుకొనుటను గురించి ఆలోచించుచున్నారు.

నైజాము సంస్థానములో కమర్షలు కార్పొరేషను నేర్పరుచుట

నైజాము సంస్థానములో ఒక కమర్షలు కార్పొరేషనును యేర్పరుచుటకు సంబంధించిన ఒక విధానమును నైజాము దొరతనమువారిపుడు పరిశీలించుచున్నారు. స్టాండర్డు క్లాతును వీదవారికి అందజేయుటలోను విక్రయించుటలోను మొదటనీకార్పొరేషనువారు దొరతనమువారి యేజెంట్లుగా పనిచేసెదరు. ఈ సంస్థానములో వేరువేరు మిల్లులవారు తయారుచేయవలసిన బట్టల మొత్తమును దొరతనమువారు నిర్ణయించిరి. అన్ని మిల్లులవారును ఆ మొత్తములను తయారుచేయుటకు చాల చురుకుగా పనిచేయుచున్నారు. బట్టలను మాత్రమేగాక తక్కిన అన్ని వస్తువులను కొనుట అమ్ముట మొదలైన పనులన్నియును యీ కార్పొరేషనువారి పరిశీలనకిందనే జరుగుచుండును. నైజాము సంస్థానములోని స్టేటు బాంకివారు కార్పొరేషనువారికి కావలసిన ధనమునంతను యిచ్చుచుందురు. (అ. ప్రె.)

పాకిస్థానుకోరిక

శ్రీ కాశీకృష్ణాచార్యుల ఖండన

బందరు, జనవరి 10:—

శ్రీ కాశీ కృష్ణాచార్యులవారు హిందూ మహాసభవారి తీర్మానములను గురించి ప్రసంగించుచు ఇట్లనిరి:—

"ముస్లిములీగు నాయకులు, ఇంకను "నన్నుముట్టుకొనకు"మను ఆటఆడుచు, తమ సంఘముచుట్టు ఒకముండ్లకంపనువేసికొనుట శోచనీయము. ఇయ్యది వారి సంఘము వీర్యశౌర్యములకు, పూర్వచరిత్రకు, తగినపని"అనిరి. సాంఘికపద్ధతులపై స్వయం నిర్ణయసూత్రమును వర్తింపజేయుట, దేశము యొక్క విలయమునకే హేతువనిరి. ఆ సూత్రవిచ్ఛేదమును అగునని రి. అక్బరు చక్రవర్తి చరిత్రను స్మరించి, అక్బరు చక్రవర్తి, యావజ్జీవమును దేశముయొక్క ఐకమత్యమునకును, హిందూ-ముస్లిము సఖ్యమునకును, తనసర్వస్వము అర్పించెను. నేటి ముస్లిములీగువారు, ఆయన చరిత్రను, ఆశయములను ఉల్లంఘించుటయే పనిగాపెట్టుకున్నారా? అనిరి. అతని ఆదర్శములను తిరుగదోడనున్నారా"అని ప్రశ్నించిరి. (స్వ. వి.)

పత్రికలవై ప్రభుత్వచర్య

శ్రీ కాశీ కృష్ణాచార్యులవారి అభిప్రాయము

బందరు, జనవరి 7:—

శ్రీ "మాతృభాషా" పత్రిక సంపాదకులును, విద్వద్వరేణ్యులు నగు శ్రీ కాశీ కృష్ణాచార్యులవారు నేడు పత్రికలపట్ల మద్రాసు ప్రభుత్వమువారి చర్యను విమర్శించుచు ఇట్లనిరి:-ప్రభుత్వమువారు అనేక పత్రికలపట్ల యిటీవల కనుపరచిన చర్య విచారణీయము. పత్రికా సంపాదక సమితికినీ, ప్రభుత్వమువారికిని, వార్తా ప్రచురణ విషయములో వచ్చిన అభిప్రాయ భేదములను బట్టి, కొంతవరకు ప్రభుత్వ వార్తల ప్రచురణయందు సంకోచము కలిగినది. సర్కారువారు పత్రికలకు, తమప్రచురణలను అందచేయుట ఇకనుండి నిల్పివేయుదురని తెల్పుటచేత, మరింత వార్తాసంకోచము ఏర్పడినది. తమ వార్తలను తామే సర్కారువారు నిల్పివేసికొనుట విచారణీయము. ఇందువల్ల, ప్రజలకు చాల నష్టము సంభవించుచున్నది. వార్తలను తెలిసికొనుహక్కు ప్రజలనుండి తీసివేయుట బాగులేదు.

ఏది యెట్లున్నను, పునర్విచారణ చేసికొని, ప్రభుత్వమును, పత్రికాసంపాదకులును, తమతమ గౌరవమునకు భంగములేకుండ, మామూలు పరిస్థితులను నిలువబెట్టుదురని ఆశించుచున్నాను." (స్వ. వి.)

ఆంధ్ర రాష్ట్ర హిందీప్రచార సంఘం

నూతన కార్యవర్గము

బెజవాడ, జనవరి 8:—

25-12-43 న భీమవరంలో జరిగిన పై సంఘ సాధారణ సభా సమావేశములో 1943 సం॥ కు ఈ క్రిందివారు కార్యనిర్వాహక సమితి సభ్యులు ఎన్నుకోబడిరి: —

శ్రీయుతులు కొండ వెంకటస్వయ్యపంతులు అధ్యక్షులు - గుంటూరు, కొంకిమళ్ల నాగభూషణరావు ఉపాధ్యక్షులుసభ్యులు:- బెజవాడ, కొమాండూరి శకకోపాచార్యులు- కాకినాడ, వేమూరి ఆంజనేయశర్మ - భీమవరం, చిట్టూరి లక్ష్మీనారాయణశర్మ - తెనాలి, సూరపనేని సుబ్బయ్య-తాడంకి, ఎన్నేని లక్ష్మీనారాయణచౌదరి - బెజవాడ, మూలలక్ష్మీనారాయణస్వామి - తాడిపత్రి, బి. సుభవనం - నంద్యాల, పెండ్యాల విశ్వనాథశర్మ - భీమవరం, ప్రేలెప నరసింహమూర్తి-ఓగిడి, మాదలదినాగయ్య-క్రొవ్వ, యం. వి. రామారావు - పెక్కలి, చెంగలరాయరెడ్డి- క్యాసంబల్లి, ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగార్లు కార్యదర్శి- బెజవాడ.

శ్రీ॥ శ్రీకావర్తి సుబ్బయ్యశ్రేష్ఠి

పెనుకొండ, జనవరి 8:—

ఈయూరి, వర్తకప్రముఖులును శ్రీ కావర్తి సుబ్బయ్యశ్రేష్ఠిగారు నిన్నటిదినం కాలధర్మము పొందిరి. వీరికి భార్యయు, 5 గురు కుమారులు, 5 గురుకుమార్తెలుగలరు. చనిపోవునప్పటికి సుమారు 70 సం॥లు.

(స్వ. వి.)

కర్నూలుజిల్లాలో పాటకజనం అవస్థ

పత్రికావిలేఖరులు కలెక్టరుకు స్థితిగతులు తెల్పుట

హిందూపూరులో రాగులకై బీదలకష్టాలు

(వేరు విలేఖరులవద్దనుండి)

కర్నూలు, జనవరి 9:—

ప్రతినిత్యము పెరిగిపోవుచున్న ఆహారవస్తువులవిషయమై చర్చించుటకు కర్నూలు పత్రికావిలేఖరులు జిల్లాకలెక్టరు శ్రీ యం. శేషాద్రి బి. సి. యస్. గారిని మొన్న మధ్యాహ్నం కలుసుకొని చర్చించిరి.

పాటకజనం ఇబ్బంది

కర్నూలులో గోధుమలు, రాగులు, సజ్జలు, ఉద్దిపప్పు, పెసలు, అగ్గిపెట్టెలు బొత్తిగా దొరకుటలేదని విలేఖరులు చెప్పి, బియ్యం రూపాయికి రెండుపళ్ల వంతునే అమ్మబడుచున్నది గాన, ప్రజలకు విపరీతకష్టములు యేర్పడినవని తెలిపిరి.

పాటక జనుల విషయమై విలేఖరులు మాట్లాడుచు వారికి ముఖ్యముగా కావలసిన జొన్నలు ప్రస్తుతం ఐదుపళ్లవంతున విక్రయింపబడుచు అదికూడ రేషనింగు పద్ధతి ప్రకారము కొంచెం దొరుకుచున్నదనియు ప్రక్కననుండు వైజాగు సంస్థానమునుండి ఈ ధాన్యాన్ని తెప్పించుటకు వీలుకాదాయని కలెక్టరుగారిని అడిగిరి.

మిగత ఆహార వస్తువుల ధరలు పెరిగిన విషయమై వివరముగా కలెక్టరుగారికి తెలుపుచు 13 పళ్ల వంతున అమ్మబడుచుండిన కొర్రలు ప్రస్తుతం నాలుగుపళ్ల వంతున విక్రయింపబడుచున్నదనియు, కందిపప్పు ఆరుపద్దు ఉండినది యిప్పుడు రెండుపళ్లే యనియు, ఉప్పు 9 పద్దు ఉండినది, యిప్పుడు ఆరుపళ్లే అనియు, బెల్లము రూ 1-8-0 మణుగు అమ్మబడినది, ప్రస్తుతం రూ 5/- వంతునే దొరకుచున్నదనియు, మిరపకాయలు రెండురూపాయలకు బరువు రూ 8-0-0 మణుగు విక్రయింపబడుచున్నదని తెలిపిరి. వంటసరకులు మామూలు తూకములకు బరువు రాళ్లనుపెట్టి తూచి ప్రజలకు విక్రయించుచున్నారని తెలిపిరి.

యీనెల మొదటితారీఖున ప్రజలకు అమ్ముటకుగాను వర్తకులకు యిచ్చిన 70 సంచీలు చక్కెర మాయమైన విషయము విలేఖరులు తెలిపి ప్రజలకు ఇందువల్ల నానాకష్టములు యేర్పడినదని చెప్పిరి దీనిని పోగొట్టుటకు చక్కెర, కిరసనాయిలుకు రేషనింగు కార్డులు పంచిపెట్టవలసినదని కోరిరి.

కలెక్టరుగారి సమాధానం

జిల్లాకలెక్టరుగారు అన్నిటికి సమాధానం తెలుపుచు ఎక్కువలాభములు గడించుటకై సరకులను దాచిపెట్టి రహస్యముగా యెక్కువ ధరలకు విక్రయించువారిని పట్టుకొనుట అతిదుర్లభమనియు, ఇట్టి సమాచారములు తగు సాక్ష్యముతో తెలిపినవారిని శిక్షించుటకు తాను యెల్లప్పుడు సిద్ధమేననిరి. ముఖ్యముగా యీ విషయములో ప్రజల సహకారము లేదని వగచిరి.

ధాన్యం దిగుమతి ఏర్పాటులు

వైజాగుప్రాంతమునుండి జొన్నలను, బెజవాడనుండి బియ్యమును తెచ్చుటకు యేర్పాటులు గావింపబడు ననిరి.

జిల్లాలోనున్న కాలపరిస్థితుల విషయమై విలేఖరులు ప్రశ్నించగా, కారుమంచి ఫిర్కాలో ప్రస్తుతం జరుగుచున్న పెట్టు వర్కును విషయమై తనకు తెలుపబడినదనియు, అచ్చట పనిచేయుచున్న కూలీలకు ధనము నిచ్చుటకు బరువు ధాన్యము నిచ్చు విషయము ఆలోచించబడుననియు తెలిపిరి.

ఇంతటితో ఈ సమావేశం ముగిసినది.

ఒకసవరణ

ఈ నెల 7 వ తేది పత్రికలో 'రాయలసీమ జిల్లాలలో ఆహారపదార్థాలకు కఱవు' అను శీర్షికక్రింద కర్నూలు వార్తలలో చక్కెర విషయమై వ్రాయబడిన దానిలో కో-ఆపరేటివ్ స్టోరులో కూడ ప్రజలకు చక్కెర దొరకలేదని అర్థము తేలుచున్నది. నిజముగా కో-ఆపరేటివ్ స్టోర్సువారు మాత్రం ప్రతి ఆదివారం తమ మెంబర్లకు పంచిపెట్టిన పిదప ప్రజలకు కూడ యిచ్చుచున్నారు. ప్రతిఒక్కరికి వారమునకు ఒకకిసె విక్రయించుచున్నారు.

పాలకొండలో చిల్లరకరువు

పాలకొండ, జనవరి 8:—

పట్టణమందు ఎచ్చట వినవచ్చినను చిల్లరకరువు హెచ్చుగానున్నది. కాఫీ హోటళ్లు, బట్టలదుకాణములు, సర్వీసు బస్సులు మున్నగువానియందు చిల్లరకొరకు రూపాయి మున్నగునోట్లు తనఖాపెట్టుకొనుచుండుట పరిపాటియైనది.

కిరసనాయిలు కరువు

కిరసనాయిలు సప్లయికాక ప్రతి గృహస్థుడు దీపములు పెట్టుకొనుటకు చాలా అవస్థలుపడుచు దీపములేక ఒళ్ళొక్కప్పుడు చాలాపాట్లు పడుచున్నారు. కొందరు సీసాలుపట్టుకొని సైకిళ్లపై 19 మైళ్ల దూరము నందుగల ఆమదాలవలసకు పోవుచున్నారు.

పెనుకొండలో అగ్గిపెట్టెలు కిరసనాయిల్ డబ్బాల స్వాధీనం

పెనుకొండ, జనవరి 8:—

ఈయూరి బజారువీధియందు పైభాగమునున్న యొక పాతనుడియందు 4 తే యొక జాజికాయిపెట్టె నిండ అగ్గిపెట్టెలున్నట్లు, సమీపమున ఆడుకొనుచుండిన బాలురచే కనుకొనబడెను. పై విషయము పోలీసువారికి తెలియగా, వారు సదరీపెట్టెను పోలీస్టేషనుకు తీసుకొనిపోయిరి. సదరీపెట్టెలో సుమారు 6 గ్రోసులు అగ్గిపెట్టెలున్నట్లు తెలియుచున్నది. పై పెట్టె యెవరిదైనది యింకను తెలియదు. పై విషయమై పోలీసువారు దర్యాప్తుచేయుచున్నారు.

నిన్నటిదినము బజారువీధికి పైభాగమునున్న యొకయింటిదొడ్డిలో యొక సీసమూసెడబ్బా (సీలుచేయబడినది) యింటి యజమానిచే కనుగొనబడెను. పై విషయం యింటియజమాని పోలీసువారికి తెలుపగా పోలీసువారు సదరీ డబ్బాను స్వాధీనపరచుకొనిరి.

హిందూపూరులో రాగులకై బీదలకష్టాలు

హిందూపురము, జనవరి 10:—

దినదినమూ ఆహారపదార్థాల కెక్కువ కష్టస్థితి యేర్పడుచున్నది. నిన్నటిరోజు హిందూపురము సంతకు రాగులకై వచ్చియు వేలకొలది బీద పల్లెవాసులు రాగులు దొరకక వొట్టిచేతులతో వాపసువెళ్లిరి. సంతలో రాగులు అమ్మనేలేదు. స్థానిక తహసీల్దారుగారు కొందరు స్థానికప్రముఖుల సహాయంతో కోపన్న పద్ధతిని తాలూకాఫీసు ఆవరణంలో బీదలకు రాగులిచ్చుటకు ఏర్పాటు చేసిరి. ఆహారపదార్థాల విషయము నానాటికి తీవ్రరూపము దాల్చుచున్నందున హిందూపురమునుండి ఎచ్చటికిగాని ధాన్యము నెగుమతిచేయగూడదని అధికార్లు నిషేధించిరి. కొద్దిరోజుల్లోనే పురపాలక సంఘమువారు పురములో కావలసిన రాగుల జాబితాను తయారుచేసి వార్డు సిస్టముతో డిపోలను వుంచెద రని తెలిసినది.

చిల్లర అభావము వర్తకుల యిండ్లసోదాలు

నిన్నటిరోజు స్థానిక పోలీసువారు హిందూపురమున శ్రీసంజీవయ్య, రామయ్య, వెంకటేశయ్య, అను వర్తకుల అంగళ్లు చిల్లరకై సోదాచేయగా సుమారు 270 రూపాయల చిల్లర దొరికిన దని తెలిసినది.

ఎక్సైసు ఇన్సుపెక్టరుకు బలమగు దెబ్బలు

బళ్లారి, జనవరి 10:—

బళ్లారి సర్కిలు ఎక్సయిజుశాఖ అసిస్టెంటు యిన్స్పెక్టరు ఆర్. గోపాలయ్యంగారును ముగ్గురు ఆర్డర్లీలును రహస్యముగా బట్టీపట్టబడుచున్న సారాను పట్టుకొనుటకు యీనెల 7 వ తేదీ గురువారము నాడు మధ్యాహ్నము బళ్లారికి 6 మైళ్లదూరములోనున్న హొన్నాళ్లి గుట్టల వద్దకు వెళ్లిరి. అక్కడ రహస్యముగా సారాను బట్టీపట్టుచున్న సుగాలీతెగవారు వీరిని నలుగురిని కర్రలతో కొట్టిరి. వారిమీద రాళ్లను విసరిరి. ఇన్సుపెక్టరుకు బలమైనదెబ్బలు తగిలినందున ఆయనకు స్మారకమూర్ఛ కిందపడిపోయెను. మిగిలినవారు పారిపోయిరి.

కొన్ని గంటలైన పిమ్మట అతనికి తెలివి వచ్చినది అతిడుబళ్ళారివచ్చి దీనినిగురించి బళ్లారి పోలీసువారికి తెలియజేసెను. వారు సుగాలీలమీద పీనలుకోడు 323, 353, 379 సెక్షనులకింద కేసు రిజిస్టరు చేసుకొనిరి. వీరు స్మృతి లేకుండ పడియున్నప్పుడు సుగాలీలు అతని జేబులలోను వంటిమీదనున్న వస్తువులనుగూడ తీసికొనిపోయిరని తెలియుచున్నది. (స్వ. వి.)

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జనవరి 11:—		1-0 గం.
సవరను 1-కి	(టోకుధర)	48-4-0
సవరను 1-కి	(చిల్లరధర)	48-6-0
పెట్లా బంగారు	(తులం)	65-11-0
గోల్డుమూసా తులము 1-కి		65 2-0
వీసము వెండి తులము 100-కి	(రెడీ)	100 4-0
వెండి తులం	1-కి	1-0-8

ప్రాచీన, నవీనకవిత్వం

ఆంధ్రమహాసభలో డా॥ చిలుకూరి నారాయణ రావుగారి ప్రసంగం

చెన్నపురి, జనవరి 10:—

శతావధాని శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రిగారికి మొన్న చెన్నపురి ఆంధ్రమహాసభవారు సన్మానం చేసినపుడు అధ్యక్షత వహించిన డా॥ చిలుకూరి నారాయణరావు కవిత్వతత్వమునుగూర్చి ఇటుల చెప్పారు:—

ఈనాడు ఒక మహాకవిని ఒక మహాసభవారు ఆదరిస్తున్నారు. ఇట్లాంటి సుదినాలు మనదేశంలో చాలా తక్కువగా సంభవించుచున్నవి. కవిత్వం అనే విషయాన్నిగూర్చి అనాదినుంచి విమర్శలుజరుగుతునేయున్నవి. ఆలంకారికులు ఈ విషయమై తగవులాడుచునే యున్నారు. ఈ విషయమై ఇదమిద్ధమని నిర్ణయములేదు. వీరి చర్చలలో సత్యమున్నమాట నిశ్చయము. కవిత్వపు సొగసును అనుభవించే మనస్సుతుబట్టి అది ఉండును. అందరిని అందరు కవులు మెప్పించుదురనుట సాహసము. కావ్యమునునది ఆనందసాధనమునకు ఏర్పడిన ఒక కళ. ఈ విషయమును అందరు ఆలంకారికులు అంగీకరించిరి.

కవిత్వంలో విప్లవం

పూర్వఛందశ్శాస్త్రజ్ఞులు ఏర్పరచినదానికి లోబడినదే కవిత్వ మనునది చాలమంది పండితుల మనములందు నెలకొనియున్నది. నేడు ఆంధ్రదేశమునందు తెక్కిన విషయములందువలెనే కవిత్వప్రపంచమునగూడా "విప్లవము" బయలుదేరినది. ఖండకావ్యాలు ఉత్తమశ్రేణిలో నెంచదగినవి చాల వచ్చినవి. పాశ్చాత్య సారస్వతసంపర్కముచే ఆంధ్రవాఙ్మయమునకు కొంతవరకు వన్నె వచ్చుచున్నది. మన కవిత్వమునకు ఆదిపురుషుడు నన్నయ భట్టారకుడు. మన కవిత్వము కొంతకాల మసుసరికి ఒక త్రోవలోబడి అందులకు తప్పించుకొనలేక కొన్ని ప్రబంధములు బయలు దేరినవి. ఇందు ఇతివృత్తము మారినను భావములలో మార్పులేక ఒక అచ్చులో బోసినట్లేయున్నవి. ఆయా రచనలందు ఒక్కొక్క యుగములో ఒక్కొక్క మెరుపు, తళుకు శోభించినమాట వాస్తవమే. నన్నయతిక్కన, శ్రీనాథుడు, పెద్దన్న ఇటీవలివారిలో కొలదిమంది మాత్రము ఒక బాటలో నడచిరి.

నూత్నయుగం

ఆంగ్లసారస్వతప్రభావము ఆంధ్రసారస్వతములో కలిగినది. భాషను సులభముచేసినవారు, ఇతివృత్తము క్రొత్తగ వెలయవలెనని విశ్వసించినవారు అయిన శ్రీకాళీపీఠేశలింగంగారు నవీన ఆంధ్రయుగమునకు యుగ పురుషులని చెప్పవచ్చును. భాషా ప్రపంచమునందు పనిచేసి కవిత్వమందే అభిరుచిని పెంపొందింప జేసినవారు శ్రీ తిరుపతి వెంకటేశ్వరకవులు. వీరు అవధానాలమూలముగా క్రొత్తయుగము ప్రారంభించివారని ఘంటాపథంగా చెప్పవచ్చును. వారిశిష్యులు కవితాబీజములను చల్లి కవిత్వమొలకలకు దారితీసినారు. (ప్రాత అనగానేమో తగును, క్రొత్త అనగానే వింత గాదు, అనునుడి నేడు తిరిగి తలయెత్తి ప్రాతమీద ఒక విధమగు అభిమానము కనిపించుచున్నది ప్రాతభావములో క్రొత్తవిధమున అభిప్రాయముల నల్లడించుమార్గము బయలుదేరినది. అందులో కొందరు కృతార్థులైనారు.

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, జనవరి 11:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు.	అ.	పై.
64/2 నిప్పాన్ చలవరకం	32-8-0		
జపాను రెయూన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట) 150 (ఏ)	95-0-0		
(150 నెం. 1) బోతి	,,		
2/150 ప్లార్ ఎలిఫెంటు (10 పౌనులు) జపాను రెయూన్ నూలు	ఫ్లాకులేదు		
మగ్గురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	17-8-0		
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	12-8-0		
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	24-12-0		
80 నెం (5 పౌనులు)	31-14-0		
(కోయంబత్తూరు మిల్లునూలు) మనరాసు ధరలు			
20 కాచ్చిన్ (10 పౌ॥ కట్ట)	16-6-0		
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	17-4-0		
40 నెం రంగబిలాస్ (10 పౌ)	24-8-0		
40 నెం కామధేను (10 పౌను)	24-8-0		
40 నెం కొచిన్ (10 పౌను)	ఫ్లాకులేదు		
60 నెం పయనీరు (5 పౌ)	24-14-0		
60 నెం కొత్తారి	24-12-0		
60 నెం ఇతర రకాలు (5 పౌ)	24-7-0		
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	24-10-0		
80 నెం. పయనీరు (5 పౌనులు)	33-8-0		
80 నెం.	32-8-0		
100 నెం. పయనీరు	,,	43-8-0	

చక్కెర

కాన్పూరు	41-6-9	41-14-9

కదిలిన పండ్లను గట్టిపరచి
నల్లబడి వాడయిన పండ్లను తెల్లపరచి
రక్తస్రావము నాపి పయోరియావ్యాధి (చీము జిగురు దుర్వాసన) నాశనముచేయగల
బాలాంజన్ డిపోవారి ఔషధరాజము
భాస్కర్ బిట్టర్స్
చిరకాలానుభవమున తయారుచేయబడి అనేకమందిచే కొనియాడబడుచున్నది.
సీసా 1-కి పోస్టేజిసహా రు 2-4-0, 3 సీసాలు ఒకేసారి రు 6-0-0
డిస్ట్రిబ్యూటర్లు:-జగదీశ్ & కంపెనీ, కాకినాడ.

ROYAL INDIAN NAVY
Medical branch
There are vacancies in the Royal Indian Navy for Sick Berth Attendants.
This Branch of India's Navy is open to young men who have attained standard VI English, who are of good physique and between the ages of 17½ and 22 years.
Men of this branch are trained in anatomy, first aid, nursing and dispensing so as to be able to take medical charge in the absence of a doctor.
Pay on entry Rs. 40 p.m. all found, rising to Rs. 100 p.m. with extra allowances for those with special qualifications.
AFTER THE WAR. Remember, India needs more and more skilled hands in the Hospitals, Nursing Homes, Clinics and Dispensaries that are set up everywhere. More doctors need professional help. Trained Masseurs too, are always in demand.
There's sure to be a job for the ex-
R.I.N. SICK BERTH ATTENDANT
JOIN NOW
Apply to your nearest TECHNICAL RECRUITING OFFICE
Assistant Technical Recruiting Officer, Hoti House, Abbottabad.
Deputy Technical Recruiting Officer, Lal Darwaza, Mirzapur Road, Ahmedabad.
Assistant Technical Recruiting Officer, 31, Alexandra Road, Near Butchery, Ambala Cantt.
Technical Recruiting Officer, Cornwallis Barracks, Trinity Road, Bangalore.
Assistant Technical Recruiting Officer, Old Telegraph Office, Bungalow No. 39, Belgaum.
Assistant Technical Recruiting Officer, Congress Office Road, Governorpet, Bezwada.
Assistant Technical Recruiting Officer, Esplanade Maidan (North), Dhobi Talao, Bombay.
Deputy Technical Recruiting Officer, 3/4, May Road, Hastings, Calcutta.
Assistant Technical Recruiting Officer, Opposite Supply Depot, Campbellpore.
Deputy Technical Recruiting Officer, Trichy Road, Coimbatore.
Assistant Technical Recruiting Officer, 1, Lothian Road, Kashmere Gate, Delhi.
Assistant Technical Recruiting Officer, Bungalow No. 12, Near Bhai Band Club, Hyderabad (Sind).
Assistant Technical Recruiting Officer, Jada Road, Jhelum.
Assistant Technical Recruiting Officer, 1, Cantonment, Jullundur.
Assistant Technical Recruiting Officer, 10/1 Fowler Lines, Karachi Saddar.
Assistant Technical Recruiting Officer, 30, Davis Road, Lahore.
Technical Recruiting Officer, 22, Davis Road, Lahore.
Technical Recruiting Officer, Hazratganj, Lucknow.
Assistant Technical Recruiting Officer, Sheepshanks Road, Ludhiana.
Deputy Technical Recruiting Officer, Pudupet Lines, Mount Road P.O., Madras.
Deputy Technical Recruiting Officer, Assembly Rest House, Nagpur.
Assistant Technical Recruiting Officer, Tan Bazar Road, Narayanganj.
Assistant Technical Recruiting Officer, Exhibition Road, Patna.
Assistant Technical Recruiting Officer, Jamrud Road, Peshawar Cantt.
Technical Recruiting Officer, Staunton Road, Poona.
Assistant Technical Recruiting Officer, C/o The Administrative Commandant, Quetta.
Deputy Technical Recruiting Officer, 125, Market Road, Rawalpindi.
Assistant Technical Recruiting Officer, No. 2, Civil Lines, Sargodha.
Assistant Technical Recruiting Officer, Krishna Lodge, Near Bhed Nala Bridge, Kachehry Road, Sialkot.
Assistant Technical Recruiting Officer, Madura Road, Trichinopoly.
Assistant Technical Recruiting Officer, Bharat Building, Railway Station Road, Trivandrum.
C.RU.80

తిరిగి క్లబ్బు చాంపియన్ అయినాడు!


ఒకప్పుడు టెన్నీ క్లబ్బులో టెన్నిస్ చాంపియన్. క్రమేణ అతని ఆట మందగించింది. తిరుగుపు ఛాంపియన్ షిప్ పోటీలు దగ్గరకొస్తున్నవి. అప్పుడు అతనికన్న యెవ్వరు ఎక్కువ బాధపడలేదు. అప్పుడు కృష్ణన్ బాబు రహస్యము "అనుదిన స్వల్పమోతాదు" విన్నాడు. ఒకటి రెండు వారాల్లో అతని ఆటలో గొప్ప మార్పుకలిగింది — రెండింతో అర్థుతంగా వాలీ చేస్తున్నాడు, డ్రైవుచేస్తున్నాడు. అందర్నీ ఓడించాడు. చివరికి ఆరోజు వచ్చింది—ఫైనల్సు. చివరిసెట్టులో టెన్నీ సామర్థ్యం వెల్లడైంది. 6-1 లో ఛాంపియన్ షిప్ పొందాడు.
మీరుకూడ ఆట్లే ఆలసి "ఆట పోగొట్టుకుంటే" ఒక కృష్ణన్ సీసాను తెప్పించండి. ప్రొద్దున్నే టీలో గాని, వేడినీళ్లలో గాని ఒక చిటికెడు వేసుకుని త్రాగండి. మీ శరీరంలోని కల్మషం పోయి మీలో యింతో ఆరోగ్యం మీకు కనిపిస్తుంది. మీరు యౌవనవంతులవుతారు. "కృష్ణన్ తత్వం" పొంది జీవిత సౌఖ్యం అనుభవించండి.
కృష్ణన్ సాల్ట్సు
Kruschen Salts

పరిరక్షితమైన శరీరమునగా ఆరోగ్యముగా నుండుట

● మీ శరీరములో శక్తి దగ్గినప్పుడు అతిశీఘ్రముగా నుండురు. ఉత్సాహము పోయి యేమీ చేయజాలకుందురు. అతి మలవిసర్జనలు, కన్నచిన్న జబ్బులు రేయుము. అప్పుడు మీకు, వాటర్ బరీస్ కాంపౌండుయొక్క పుష్టినిచ్చు గుణము లావశ్యకము. అది మీ ఆకలిని వృద్ధిచేసి, శరీరమునందు బలపర్చి, నైత్యము చేయకుండా కాపాడి, యౌవనవంతులుగా చేయును. మంచి ఆరోగ్యమునకు నేటినుండే అనుదినము వాటర్ బరీస్‌ను సేవించుట ప్రారంభింపుడు.
వాటర్ బరీస్ కాంపౌండు
మిమ్ముల ఆరోగ్యవంతునిగా నుంచును.
87U

by smoking
GRIMAULT'S CIGARETTES
గ్రిమాల్ట్సు ఉమ్మెత్త, ఇండియన్ సిగరెట్లను కాల్చి ఉబ్బసము పోగొట్టుకొనండి.
SOLE DISTRIBUTORS FOR INDIA: SMITH STANISTREET & CO. LTD.
CALCUTTA - BOMBAY - AMRITSAR - LUCKNOW

స్టాకిస్టులు & మాన్యుఫాక్చరర్లు
రసాయనములు, ఖనిజములు, సుగంధద్రవ్యాలు, అవసరమైన నూనెలు, ఎరువులకు
R. S. KOTHARY & COMPANY
7, Karbala Mohammad Str.
Calcutta : Cable : Overmatch :

ప్రాణరక్షణకు
భీమా
భీమాకు
హిందుస్థాన్ మ్యూచుయల్
ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
మచిలీపట్టణము
వారికి దరఖాస్తుచేయండి!
మామూలు పురజనుల కందరికీ యుద్ధ సమయములో ప్రాణాపాయ బాధ్యత వహించగలదు.
అన్నిజిల్లాలలోను చురుకుగా పనిచేయగల యేజెంట్లు కావలెను.
వివరములకు:—
తల్లాప్రగడ రామారావు,
జనరల్ మేనేజరు.

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను

[illegible] సంవత్సరము వంటచెరుకునకు [illegible] సరుకు కైలు ది 1-4-1943 నుండి పర[illegible] సీలుపెట్టిన టెండరు మద్రాసు కార్పొ[illegible]నకు కమిషనరు గారిచే ది 22-1-1943 [illegible]వారం సాయంత్రం 3 గంటలవరకు తీసి[illegible]బడును

ప్రతి టెండరుతోను కౌండరు డిపాజిటు [illegible] రు 300 లు కార్పొరేషను ట్రెజరీలో [illegible]ల్లించి ఆ రసీదును పంపవలెను టెండర్లు [illegible]యమునయందున రొక్కముగా, చెక్కు [illegible] తీసికొనబడదు

టెండరు కంట్రాక్టులయొక్క అచ్చు [illegible]రములు సెట్టు 1-కి రు 2/- చొప్పున [illegible] కార్పొరేషను ఇంజనీరు గారివద్ద [illegible] పొందవచ్చును.

[illegible]శాఖలసియన్న సప్లయిరు టెండరుదార్లు [illegible] యివ్వగోరెదము

(1) నెం 4, అయ్యా మొదలీయి, చిం[illegible]ద్రిపేట్ వద్ద మధ్యాహ్నభోజనపు సెంట [illegible]కు 400 టన్నులు

(2) పెరియమెట్టోడ్డు మెటల్ డిపో [illegible] వద్ద 200 టన్నులు

(3) కిర్పాకు వార్డువర్కు పంపింగు [illegible] వద్ద 200 టన్నులు

(4) రాయపురం, లాకాలేరు పంపింగు [illegible]లవద్ద 200 టన్నులు

(5) పట్టణపు సరిహద్దులలో ఇతర కచ్చట [illegible]నకు 580 టన్నులు

పై వాటిలో ఏట్టి కారణములు తెల్పకయే [illegible]కటికి గాని కొన్నిటికి గాని టెండరు అంగీ[illegible]రించుట కైనను ఏ ఒకటి గాని అన్నిటికి [illegible] టెండరు నిరాకరించుట కైనను కమిష[illegible]నరు హక్కులదు

అంగీకరింపబడిన టెండరుదారు సెక్యూ[illegible]రిటీ రు 1000 లు డిపాజిటుచేసి, [illegible]ప్రభుత్వపు సక్రమముగా నిర్వహించుకు [illegible]నట్లయితేనే ఒక అగ్రిమెంటు ఎగ్జిక్యూట [illegible]బడును.

[illegible]గారి తమ పెదరును ఉపసంహరించుకొనినను, సెక్యూరిటీ చెల్లించక అగ్రిమెంటు ఎగ్జిక్యూటు చేయకపోయినను, తమ టెండరు డిపాజిటును కోల్పోయెదరు.

కిష్టన్ బిల్డింగ్స్, మద్రాసు, 9-1-1943 } ఒ పుల్లారెడ్డి, కమీషనరు

ప్రమేహం - పొడలు

మేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొ॥ వాటిని ఖండించుటకు

పాలసుగంధి లేహ్యము

20 తులా డబ్బి రు 1/8/- విడి రు 0-7-0 [illegible] ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం, పిఠాపురం, పిఠాపురం జిల్లా

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

ఫిక్సెడ్ డిపాజిట్లు

హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను ఫిక్సెడ్ డిపాజిట్లపై వడ్డీ దిగువ తెలిపిన రేట్లప్రకారము యివ్వబడును.

1 సం॥ము సాలుకు 2¼%

2 సం॥లు సాలుకు 2½%

సంవత్సరములోపు కాలవ్యవధిగల డిపాజిట్లమీద రేట్లకు వ్రాసి తెలిసికొనవచ్చును.

సులభమార్గము దగ్గు, ఆయాసము నివారించుకొనుటకు

కాశ్మీర్ ఒకటే

అన్నిచోట్ల దొరకును.

క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

చిలుమూరు రైల్వే కేసు

(•)

ముద్దాయిలకు శిక్షలు

అల్లూరు కేసులో 12 మందిపై ఛార్జి

(మా విశేషరులు దద్దమండి)

తెనాలి, జనవరి 9 —

తెనాలితాలూకా చిలుమూరు రైల్వే కేసులో అదనపు స్పెషల్ మేజస్ట్రేటు ఆలీజనాబ్ అన్సారీ సాహెబుగారు నిన్నటిరోజున ఒంగోలు మకాములో శ్రీ ముసునూరి రవివర్మ, శ్రీ బండికట్ల హరిప్రసాద్, శ్రీ చిటిజొమ్మ అప్పారావు, శ్రీ కామినేని పానకాలు, శ్రీ ఖట్టమనేని దశరథరామయ్య, శ్రీ అన్నె సీతారామయ్యగార్లకు ఒక్కొక్కరికి 2 సంవత్సరముల కఠినశిక్షలు విధించుచు తీర్పుచెప్పిరి. శ్రీ జొన్నలగడ్డ తిరుపతి, శ్రీ పగడాల బిక్షాలుగార్లను విడుదల గావించిరి. మిగిలినవారిపై నేరాల విచారణ జరుగుచున్నది.

కాంగ్రెసుకార్యాలయం చరాస్తి జప్తు

తెనాలి, జనవరి 9 — గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యాలయములో నిన్నటిరోజున తెనాలి పోలీసువారు సదరు కార్యాలయం తాలూకు బీర్వాలు పెట్టెలు పుస్తకములు వగైరా సామానులు 53 ను స్వాధీనపరచుకొనిరి

అల్లూరు కేసులో ఛార్జీలు

నెల్లూరు, జనవరి 9 —అల్లూరు పోలీసు స్టేషను తగలబడిన సందర్భమున పోలీసువారు 12 మందిమీద కేసుపెట్టినారు. ఆకేసున నెల్లూరు సబ్ డివిజనలు మేజస్ట్రేటువారి విచారించి పన్నెండుమంది ముద్దాయిలపై ఛార్జీ చేసిరి కేసు 15, 16 తేదీలకు వాయిదా వేసిరి.

వరంగల్లు సత్యాగ్రహికి శిక్ష

హైదరాబాదు, జనవరి 7 —

మట్టిపాడులో ఈ నెల 8 వ తేదీ ఉదయం ఒకసభలో ఉపన్యసించిన సందర్భమున అరెస్టుకాబడిన శ్రీ కళోజి నారాయణరావు గారి కేసు జైలులో నేవిచారణజరుపబడెను జిల్లామునసబు గారైన మూర్తిజాఖాను గారు, గుడ్డాయికి రెండు సంవత్సరముల కఠినశిక్ష వేయిరూపాయల జరిమానా విధించిరి. జరిమానా చెల్లించనిచో దానికిబదులు ఆరు నెలలు అదనంగాపైదు విధించిరి

4 వ తేదీన పోలీసులు శ్రీ నారాయణరావుగారి జరిమానాక్రింద వారి అన్నగారి ఆస్తిని జప్తుచేసుకొని వెళ్లిరి.

ఆర్ష రసాయనశాల, ముక్త్యాల.

ఆయుర్వేదౌషధములకు నిలయం

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి

కుష్టు - సుఖ - చర్మ - బొల్లి

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకనిపెట్టి వేనకు వేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే

వివరములకు —

రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

శుభవార్త

నేను రాజమండ్రిలో వసతిగ నుండవలసి వచ్చినది. ప్రజలందరియొక్క సౌకర్యము నిమిత్తము ఫార్మసీని కూడా రాజమండ్రిలోనే వుంచుట మంచిదని తలచి రాజమండ్రిలో నొక పెద్దభవనమును నిర్మించి ఫార్మసీ కార్యస్థానమును బెజవాడ నుండి రాజమండ్రికి మార్చితిమి బెజవాడలో కూడ పెద్దబ్రాంచి యున్నది కనుక యికముందు వ్రాయజాబులను

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్స్, రాజమండ్రి (M. S M Ry)

అనెడి అడ్రెసుకు వ్రాసినయెడల అన్ని విధముల సౌకర్యముగ నుండగలదు ఇట్లు,

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

SEX FREE BOOK!

"Standard Health gives you sensational information on sex and other topics of vital interest to you

GREENFIELDS LIMITED SRINAGAR, KASHMIR

కామాగ్ని రసాయనం

మాత్రమునతో పోయెడి సర్వమును నిలిపి పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తవృద్ధి, కండపుష్టి, నరములబిగి, వీర్యవృద్ధి, రతిదారఢ్యము కలిగించును సీసా 1-కి రు 3/- పోస్టేతో. ఓ ఆర్ మెడికల్ హాల్, రామచంద్రపురం తూ॥గో॥

రష్యాయుద్ధం

(1 వ పేజి తరువాయి)

మున రాష్ట్రపున కుత్తరమున మరికొన్ని పట్టణములు పల్లెలు శత్రురహితము లైనవి టాట్స్కాయాకు 11 మైళ్ళ తూర్పున కోవిక్కినులోని జర్మనుసేన లొంగిపోయెను

తూర్పున స్టాలిన్‌గ్రాడు రంగమునుండి వందమైళ్ళజడిల్పుగలప్రదేశముమీదుగా రష్యను సేన రాష్ట్రపును సమీపించుచున్నది

వరోనెజు రంగం

వరోనెజురంగ దక్షిణభాగమున డాన్‌నెట్టు వంకకు నడచు రష్యనులను జర్మనులు నిలువరింపజాలక పోవుటవల్ల రష్యనులు ట్రాఫిమావుకు 10 మైళ్లవరకు రాగలిగిరి. స్టాలిన్గ్రాడు - లిఖియా రైలుమార్గమునకున డాన్‌నదికిని మధ్యగా ట్రాఫిమావు పట్టణమున్నది. నూరుటాంకుల సహాయముతో ఒక పూర్తి జర్మనుడివిజనుఇచ్చట విజృంభించెను. కాని చివరకు రష్యనులే విజయమందిరి.

నికలోయెవస్కయానుండి వారు 6 మైళ్లు ముందుకుపోయిరి ఉస్కగాలినిట్స్కా, కాస్టార్నోయ్, బోగయాల్లెన్స్కయాలు వారి హస్తగతమయ్యెను బోగియాల్లెన్స్కయా డాన్ డానెట్టునదులు కలియుచోటికి 19 మైళ్ల దూరముమాత్రమే.

మిల్లెరోవో - రాస్టావు రైలు మార్గమునకు పాటు సమముగా ప్రక్కన మరొక రష్యను సేనదక్షిణముగా నడచుచున్నది.

స్మాలెన్స్కరంగం

స్మాలెన్స్కరంగమున ఒక గొప్ప యుద్ధము జరుగుచున్నదనియు జర్మనులు టాంకులను కాల్బలములను విశేషముగా ఉపయోగించుచున్నారనియు, పోయిన స్థలములను తిరిగి రాబట్టుకొను మొండి పట్టుదలతో పోరుచున్నారనియు వార్త వచ్చెను.

వెలికీయ్యాకీ నెవెళల మధ్య పోరాటము యొక్క తీవ్రత తగ్గలేదు ఇచ్చట శత్రుకాల్బలను శత్రుటాంకుదళములను - చేరచేయబడెను.

స్టాలిన్గ్రాడురంగం

స్టాలిన్‌గ్రాడు నగరములో 600 మంది జర్మను లొకచోట హతులైరి. డాన్ - వోల్గాలమధ్య చిక్కిన, వారినేనలలో టైఫాయిడ్ జ్వరము చాలమందిని బలిగొనుచున్నది ఆకటిబాధకు తాళలేక చచ్చిపోయిన గుఱ్ఱములనుగూడ జర్మనుసైనికులు కోసికొని తినుచున్నారు.

శత్రువిమాన నష్టం

కడచినవారంలో 307 శత్రువిమానములను 93 రష్యనుల విమానములను కూలెన.

రష్యనుల క్రొత్త యుద్ధపద్ధతులు

లండను, జనవరి 10 —

రష్యను విజయకారణమును డెయిలీ మెయిలు పత్రికావిలేఖరి యిట్లు వివరించుచున్నాడు —

"రోడ్లమీదుగాను, రైలుమార్గములమీదుగాను రష్యను సేనలు ముందుకు వచ్చునని జర్మనులు అచ్చట కాపుంచిరి కాని రష్యనుసేనలు రోడ్లు రైలుమార్గములు లేని ప్రదేశములనుండి వచ్చి ఆకస్మికముగా మీద పడుటచేత జర్మనులకు విస్మయము కలిగెను. చలికాలమునకు తగినదుస్తులు లేక జర్మను సైనికులు, రష్యనుల నూతనధాటికి బొత్తుగా తట్టుకొనజాలక, ఎల్లెడల తిరుగుముఖము పట్టుచున్నారు.

ఒక చోటి నుండి ఒక చోటికి అతి త్వరగా పోవుటకు వీలుగా శత్రుసేనలున సప్లయి ఏర్పాట్లును అమరి యున్నవి. రష్యనులును రోడ్లులేని ప్రదేశములమీదుగా కూడి సప్లయిలను సేనలను కొని వచ్చుట నేర్చుకొని ఈ విషయమున శత్రువును తలదన్నినవారైరి. రష్యనులక్రొత్త యుద్ధపద్ధతులు ఇతర మిత్రమండలిదేశము లనుకరింపదగి యున్నవి"

జెర్జెవస్కయా పతనోన్ముఖావస్థ

మాస్కో, జనవరి 11 —

కాకససు తూర్పుభాగమున జార్జెవెస్కయా పట్టణములో సగభాగమును రష్యనులు చుట్టివేసిరి 5 మైళ్ల నైరృతిగా నెజోబ్నియాను దక్షిణమున లిసొగోర్కయాను ఆక్రమించిరి జార్జెవెస్కయా-బుడెనాల్స్కా రైలు మార్గముయొక్క బ్రాంచి రైలుమార్గమును ఒబ్నియాజావెంస్కా వద్ద దాటికి. ఈ బ్రాంచి రైలుమార్గము కూడా పోవుచున్నది.

పిశటిగార్స్కా ప్రదేశముండి మిగతా రాల్నివాడివంకకు రష్యనులు దారితీయుచున్నారు.

సైకిళ్లకు నెంబర్లు

మద్రాసు, జనవరి 9 —

మదరాసు నగరంలో సైకిళ్లు ట్రైసికిల్సు లైసెన్సు పొందినవారందరు బిళ్లలను వాటికి తగిలించి యుంచకుంటే, జనవరి 15 తరువాత జప్తుచేసి వేలం వేయించబడునని కార్పొరేషను అధికారులు ప్రకటించిరి.

మద్రాసు సెంట్రలు భూమి తనఖాబ్యాంకు

డైరక్టర్ల ఎన్నిక

మద్రాసు, జనవరి 11 —

మదరాసు సెంట్రలు కో-ఆపరేటివు భూమి తనఖాబ్యాంకు వార్షిక సమావేశము నిన్న మైలాపూరులో టి. ఎ రామలింగం చెట్టిగారి అధ్యక్షతను జరిగెను. వార్షిక నివేదిక ఆమోదించబడిన తరువాత క్రొత్త డైరెక్టరుల ఎన్నిక జరిగెను.

ఉత్తర జిల్లాల తరపున వాడ్రేవు రామమూర్తిగారును, దక్షిణ జిల్లాల నుండి దివి బి సి ఎస్. రత్నసభాపతిముదల్యారు సామియప్ప ముల్యారుగార్లును పోటీలేకుండ డైరెక్టరులుగ ఎన్నుకొనబడిరి.

మదరాసు నగరము తరపున కస్తూరి లక్ష్మీనరసింహారావు, సి. జానకి రాంకెట్టి, రావు బి సి గోపాలమీనవగారు ముగ్గురు ఎన్నుకొనబడిరి. తూగోదావరి, విశాఖపట్నజిల్లాల తరపున వాడ్రేవు జగ్గరాజుగారు, నరసింహదేవర సత్యనారాయణగారిని ఓడించి గెలిచిరి కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలతరపున భోగరాజు వెంకటరత్నంగారు డైరెక్టరుగ ఎన్నుకొనబడిరి. బొల్లిని నారాయణస్వామి నాయుడుగారు ఓడిపోయిరి.

ఈ దిగువవారు గూడ డైరెక్టరులుగ ఎన్నుకొనబడిరి — పామలపాటి కృష్ణయ్య చౌదరిగారు, కె దైవశిఖామణిముదల్యారు, యస్ ఆర్. సామియప్పముదల్యారు, డా॥ ఆర్. నాగన్నగౌడ, సి. యస్. గంగనాయుడు, యస్ టి. సదాశివను, ఎ. రామచంద్రరెడ్డి, వి నాడిముత్తుపిళ్లై, పి యస్. కుమారస్వామి రాజా, కె. నంజుండయ్య, డబ్ల్యూ ఆర్ యస్. సత్యనాథను (రిజిస్ట్రారు) గార్లు మొత్తం 18 గురు.

శత్రువుల యేజెంట్లను శిక్షించుటకు ఆర్డినెన్సు

మద్రాసులో ప్రత్యేక జడ్జీల నియామకం

ఢిల్లీ, జనవరి 10 —

శత్రువుల యేజెంట్లమీదను శత్రువులకు సహాయము చేయవలెనన్న ఉద్దేశముతో కొన్ని విధములైన నేరములను చేసెడువారి మీదను చేయబడిన కేసులను విచారణచేసే వారికి శిక్షలను విధించుటకు యిండియా దొరతనమువారి పుడొకొత్త ఆర్డినెన్సును చేసిరి ఇది 1943 వ సంవత్సరము మొదటి ఆర్డినెన్స

ఈ ఆర్డినెన్సు 1939 సం॥ సెప్టెంబరు 25 తేది అనంతరం జరిగిన నేరముల కంతకు వర్తించును ఈ ఆర్డినెన్సుక్రింద నేబడిన కేసులను ఒక ప్రత్యేక మాజిస్ట్రేటు విచారించును. తీర్పులపై హైకోర్టుజడ్జి పునర్విచారణకు అవకాశ మివ్వబడినది.

మద్రాసులో అమలు

ఈ ఆర్డినెన్సుక్రింద చేయబడునట్టి కేసులను మొదట విచారణ చేయుటకు బారిస్టరు ఇ ఇ. మాక్ ఐ సి. ఎస్. గారిని స్పెషలు జడ్జీగాను, అపీళ్లను విచారణ చేయుటకు మదరాసు హైకోర్టు జడ్జీ న్యాయమూర్తి ఎస్ వాడ్వువర్తుగారిని ఇండియా దొరతనమువారు నియమించిరి.

మదరాసులో కలరాటీకాల నిర్బంధం

మదరాసు, జనవరి 9 —

మదరాసులో కలరా వుందని గవర్నరుగారు ప్రకటించి కార్పొరేషను ఆరోగ్యశాఖాధికారికి చట్టంప్రకారం ప్రత్యేకాధికారముల నిచ్చిరి వారు కలరా వచ్చిన ప్రాంతాలలో యింట్లన్ని తణికిచేయించి, నివారణచర్యలన్ని గైకొనవలెను ఈ అధికారముల ప్రకారం ఆరోగ్యశాఖాధికారిచే నగరంలో నున్నవారందరు కలరానివారణ టీకాలు విధిగా వేయించుకొనవలెననియు, నాలుగునెలల యీ మధ్యను టీకాలు వేయించుకొన్నట్లు రుజువుచేయలేనివారు శిక్షింపబడుదురనియు ప్రకటించబడెను.

హాలిఫాక్సు ప్రభువు కడపటి కుమారునికి గాయాలు

లండన్, జనవరి 11 —

వాషింగ్టనులో బ్రిటిషు రాయబారిగా నుండు హాలిఫాక్సు ప్రభువు కడపటి కుమారుడు లె॥ కిచ్చర్డ్ ఫ్రెడరిక్ ఉడ్ గారు మధ్యప్రాచ్యములో గాయపడినట్లు డెయిలీ మెయిలు వాషింగ్టన్ విలేఖరి దెలుపుచున్నాడు లె॥ వుడ్ గారికి లిబియాలో ఒక విమానదాడియందు గాయాలు కలిగెననియు అతని రెండుకాళ్లను వైద్యులు నరికివేయవలసివచ్చెననియు విలేఖరి తెలిపెను హాలిఫాక్సు ప్రభువు రెండో కుమారుడు పీటరు వుడ్ గారు గత అక్టోబరులో ఈజిప్టు యుద్ధమందు మరణించిరి.

ఇస్సూరు హత్యకేసు

అపీలులో మైసూరు హైకోర్టు తీర్పు

బెంగుళూరు, జనవరి 10 —

మైసూరు సంస్థానములో షిమోగా జిల్లాలో షికార్పూరు తాలూకాలో యిస్సూరులో ప్రజలు 1942 సెప్టెంబరు 29 వ తేదీన దొమ్మిచేసి వక అమీన్దారును వక పోలీసు సబు యిన్‌స్పెక్టరును చంపిరని పోలీసువారు 24 మంది మీద కేసు చేసిరి, స్పెషలుజడ్జీ యీకేసును సాగరులో విచారణచేసెను. 11 మందికి ఉరిశిక్షను 13 మందికి యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్షను వేసెను.

ముద్దాయిలు మైసూరుహైకోర్టులో అపీలుచేసిరి. ప్రధానన్యాయమూర్తి సర్ డి ఆర్కి. రెయిలీగారి అపీలులో నిన్న రాత్రి తీర్పుచెప్పుచు యిటుల ఉత్తరువు చేసిరి." అయిదుగురికి ఉరిశిక్షను స్థిరపరచితిని. ద్వీపాంతరవాసశిక్ష వేయబడినవారిలో వకనిని వదలివేయవలెను వాని మీద నేరము రుజువుకాలేదని అభిప్రాయపడిరి ఏడుగురికి ద్వీపాంతరవాసశిక్షను స్థిరపరచి తక్కిన 11 మందికిని వక సంవత్సరము మొదలు 10 యేళ్ల వరకును కఠినశిక్షలను వేసితిని.

లేయుద్ధం వివరాలు

జపానుకు అపారనష్టం

లండన, జనవరి 10 —

లే రేవునందు జపాను క్రొత్తసేనలు దింపుటకు చేసిన యత్నంలో 133 విమానాలను గోల్పోయెనని రాయిటరు విలేఖరి తెల్పుచున్నాడు. న్యూగినీయుద్ధంలో యింతయెక్కువనష్టం యిదివరకెన్నడు జరుగలేదు. 88 విమానాలు నాశనమయి, 29 బహుళనాశనమయి, 19 చెడినవని మరికార్టరు గారికి తెలియవచ్చెను అమెరికా ఆస్ట్రేలియా విమానాలు కలసిచేసిన విమానయుద్ధాలలో చెప్పుకోదగ్గ పెద్దయుద్ధంయిది శాకలను కొట్టేయత్నం ఒకటి, శత్రువిమానాలను కొట్టేచర్య యింకోటి హార్బరులోను సముద్రములోను యున్న నౌకలపై కొన్ని బాంబరు విమానాలు తరుచుదాడి చేయుచు బాంబులు వేయుచుండగ, మిత్రఫైటరువిమానాలు ఆనావలను కప్పుటకు మేఘంవలె ఏర్పడిన జపాను జీరో విమానాలను కొట్టుచున్నవి. మెరుపు విమానాల వైమానికులు ఒక్కొక్కరు మూడేసి జీరోలను కొట్టిరి కిట్టిహాకు 16 జపాను విమానాలను పడగొట్టి, ఒక్కటిమాత్రం తప్పిపోయెను.

ఈ యుద్ధం జనవరి 1 వ తేదీన జపాను కాన్వాయి నౌకలజట్టు గస్మట దక్షిణమున కనబడినపుడే ప్రారంభమయినది న్యూబ్రిటనుతీరాన వాటిమారం వరకు వెంటాడబడెను. ముందున్న నౌకలు రాత్రికాగానే 14,000 ట జపాను సైనికుల నౌక ముంచబడెను. 7 వ తేదీ ఉదయానే మిత్రవిమానాలు రెండువైపులనుండి దాడిచేసి 59 జపాను విమానాలను పడగొట్టినవి పగలు నౌకలకు సహాయంగా పది లేక యిరవై జపాను విమానాలుండెను చేరువనున్న జపానుశిబిరాలనుండి క్రొత్తి విమానాలు త్వరగ రప్పించబడెను. ఒకసారి యుద్ధంలో 100 విమానాలు పాల్గొన్నవి మిత్రవిమానాలు 1000 పౌనల బాంబులు వేసినవి. నేల పెట్రోలు పోసుకుంటున్న శత్రువిమానా లెన్నింటిపైనో మరఫిరంగులు ప్రేల్చినవి.

కాంగ్రెసుకు రూజ్‌వెల్టు సందేశము

చీనాలో సంతృప్తి

బొంబాయి, జనవరి 10 —

చుంకింగు రేడియోలో నేడిటుల తెలుపబడెను

"అమెరికా కాంగ్రెసువారికి ప్రెసిడెంటు రూజ్‌వెల్టుగారు పంపిన సందేశము చుంకింగులో నాయకులకు అధికమైన సంతృప్తి కలుగజేసినది

"జపానును జయించుటకు చీనాకు తగినంత సహాయ మొసగబడునని గూడ్‌వాల్టుగారొసగిన అభయం చీనావారి కందరికిని అత్యధికమైన సంతసమును కలిగించినది. అమెరికాలో కొందరికి చీనాపట్ల విపరీతాభిప్రాయములు కలవు వారు వ్రాసిన వ్యాసములు కొన్ని అమెరికాలోని కొన్నిపత్రికలలో వెలువడినవి. వాటివలన చీనావారిలో చాలసంశయములు కలిగినవి అవన్నియునుగూడ యిపుడు రూజ్‌వెల్టుగారు పంపిన సందేశమువలన తొలగిపోయినవి.



గుఱ్ఱం మార్కు

అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

అరుదైన అరేబియాదేశపు రహస్యం. సత్యం, తత్వజ్ఞానంతో నిబిడీకృతమైంది. ఒక్క మోతాదుతో మీకు దాని శక్తిసామర్థ్యాలు తెలుస్తవి. దీనిని వాడి లాభం పొందండి. ప్రతిచోట దొరకును. అహ్మదాంజన్ డిపో, 35 నరసింహరాజరోడ్డు, బెంగుళూరు సిటి.

రసాయనములు

కాస్టిక్‌సోడ, కాస్టిక్‌పొటాష్, కోబాల్టు యాసిటేట్, కోబాల్టులెనో లియేట్, కర్పూరపుపొడుము (జపాన్), కార్బన్ బ్లాక్, పెప్సిన్ మెంటు తైలము, మెంతాల్ క్రిస్టల్, ప్రశస్తమైన కర్పూరతైలము, కర్పూర తైలము-దలి మిస్టు, క్రియోసోట్ ఆయిల్, టర్కీ ఎర్రతైలం, యానిమొని ఆక్సైడ్, బొరాక్సు, యాసిడ్ యాసిటిక్ గ్లేసియల్ 99/100%, ఫార్మలి హైడ్, పోర్టాయొక్క హైడ్రో సల్ఫయిడ్, పొటాష్ ఐయొడైడ్, పొటాష్ క్లోరేట్, ఆర్సెనిక్ మార్జము, కాపిక్, సిట్రిక్ యాసిడ్, టార్‌టారిక్ యాసిడ్, జింక్ ఆక్సయిడ్, సోడియంసైక్లేట్, బోరిక్ యాసిడ్, కలిలిక్ యాసిడ్, సోడియం సల్ఫేడ్, సోడాసలిల్సు, బేరియం కార్బొనెట్, రెడ్ లెడ్, కార్బాలిక్ యాసిడ్ (ద్రవము, క్రిస్టల్) టిటానియం ఆక్సయిడ్, వైట్ లెడ్ 99/100%, క్వినైన్ సల్ఫేట్, సైపో సల్ఫేట్, ఎల్లో క్రిస్టల్ పొటాష్, గ్లిసరిన్, అప్పిన్, తైరాత్ క్రిస్టల్ మొదలైన అన్ని రకాల రసాయనములకు, "పక్క" మార్కు, "రెండు గొడ్డళ్ళు"మార్కు ఫినాయిల్‌కు మేము ఇంపోర్టర్లము, స్టాకిస్టులము, డీలర్లము

SWAIKA CHEMICAL & MINERAL CO., LTD.,
28A, POLLOCK STREET, CALCUTTA.
Phone—Cal. 6171—72 Telegram—"PADLOCK"

వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, భిషగ్వర, పీటూరి వాసుదేవశాస్త్రి విరచితము. సమస్తమూలికల ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్ప ఔషధయోగములు అభివర్ణింపబడినవి నవీనవైద్యకమతము ననుసరించియు గుణములు తెలుపబడినవి రు 5-0-0 మనీఆర్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునడల వార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసేది.

సిగరెట్లు త్రాగువారికి ఒక్క మనవి

మీరు సిగరెట్లను, వెట్టె లేకుండానే తీసుకుని ఈ కాగితపు కరువును ఎదుర్కొనుటకు తోడ్పడ గోరుచున్నాము.

వందనములు

చిల్లర వర్తకులకు

ఈ ప్రకటనను కత్తిరించి మీ ఖాతాదారులకు చూపుడు.

ఇంపీరియల్ టుబాకో కం॥ ఆఫ్ ఇండియా లి॥ వారి ప్రకటన

Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.